www.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మంచిర్యాల

20

ఆదివారం 13-8-2017



ప్రమాదపుటంచున..

» రెడ్‌డేటా బుక్‌లో దేశంలోని ఐదు జంతు జాతుల ప్రస్తావన
» ఏనుగు, సింహం, పెద్దపులి, రాబందులు, మొసళ్లు అంతరించిపోతున్నాయని ఆందోళన..
» ఉమ్మడి జిల్లాలో పులి, రాబందు, మొసళ్ల ఉనికి..
» సంరక్షణకు ప్రభుత్వం చర్యలు

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

మానవుడు తన స్వార్థం కోసం చెట్లను నరికివేయడంతో పలు జంతుజాతుల ఉనికి అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇంటర్నేషనల్ కన్వెన్షనల్ ప్రొటెక్షన్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సెస్ వారు మన దేశంలో అంతరించడానికి చేరువలో ఉన్న జీవజాతుల జాబితాను తయారు చేశారు. అందులో ఏనుగు, సింహం, పెద్దపులి, రాబందులు, మొసళ్లు ఉన్నాయి. రెడ్ డేటా బుక్‌లో ఉన్న ఐదింటిలో పెద్దపులి, రాబందులు, మొసళ్ల ఉనికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉంది. పలువురు పర్యావరణవేత్తల సూచనలతో ప్రభుత్వం జిల్లాలో వీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటోంది. పులుల సంరక్షణకు కవ్వాల టైగర్‌జోన్‌ను ఏర్పాటు చేసింది. బెజ్జూరు మండలం మొర్రిగూడ అటవీ ప్రాంతంలోని నందిగామ రాక్ గుట్టలపైన రాబందుల సంరక్షణకు చర్యలు తీసుకుంటోంది. జైపూర్ మండలం ఎల్.మడుగులో అధికారులు మొసళ్ల సంరక్షణకు చర్యలు చేపడుతున్నారు.

7



సింగరేణి నిధులు 'కాలువ' పాలు

» నిర్మించిన మూడు నెలలకే కూలిన డ్రైనేజీ
» నాసిరకం పనులతో రూ. 30 లక్షల నిధులు వృథా

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

9

అట్టహాసంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

» హాజీపూర్ మండలంలో పోటీలను ప్రారంభించిన ఎంపీపీ వివేకానందరెడ్డి

◆ మంచిర్యాల రూరల్

7




కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఒక విజేత ఆత్మకథ

- 'రచయిత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం'

- తెలుగు అనువాదం వాడ్రేవు చినవీరభద్రుడు



పుస్తకం ముందు పేజీ

నాకు నచ్చిన పుస్తకం

నిర్మల్ కల్చరల్ : నాకు నచ్చిన పుస్తకం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం రచించిన 'ఒక విజేత ఆత్మకథ' ఇది 'ది వింగ్స్ ఆఫ్ ఫైర్'కు తెలుగు అనువాదం. అనువాదకర్త వాడ్రేవు చిన వీరభద్రుడు. కలాం జీవితంలోని బాల్యం, విద్యాభ్యాసం సాగిన తీరు, వృత్తిపర బాధ్యతలు, ఆయన అనుభవాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. తల్లితండ్రులపై గౌరవమర్యాదలు మెండుగా ఉన్న అబ్దుల్ కలాం పుస్తకాన్ని ఆయన తల్లికి అంకితమిచ్చారు. గడిచిన కాలపు ఇసుక తిన్నెల కింద మరెన్నటికీ బయటకు రాకుండా కప్పబడిపోక ముందే అనుభవాలను అక్షరబద్ధం చేయాలని ఈ ఆత్మకథలో కలాం చెప్పుకున్నారు. ఒకమేధావి హృదయం నుంచి నిరంతర సంభాషణలా ఆయన జీవనసంఘటలను వర్ణించారు. పుస్తకంలో లీనమైనప్పుడు మహాత్మాగాంధీ ఆత్మకథ సత్యశోధన గుర్తుకువస్తుంది. ఆ పుస్తకానికి సత్యం, అహింస ఆధారస్తంభాలుగా ఉంటే, కలాం పుస్తకం సైన్స్ అండ్ టెక్నాలజీలో నడిచినా మానవత్వపు వాసతో గుబాళించింది. ప్రముఖ కవి ఖలీల్ జిబ్రాన్ ప్రభావం కలాంపై ఉన్నది. మన సంతానానికి ప్రేమ, అనుబంధం, ఆత్మీయత అందించాలేకానీ మన సొంత అభిప్రాయాలను, ఆలోచనలను వారిపై బలవంతంగా రుద్దకూడదని కలాం చెబుతారు. 'మీ పిల్లలు మీ పిల్లలు కారు. మీ ద్వారా కలిగినవారే తప్ప మీవారు కాదు' అని నొక్కి చెబుతారాయన. ఈకాలపు తల్లిదండ్రులకు ఇదో గుణపాఠం కావాలి. మహత్తరమైన విజయం సాధించేవాడే అసలైన విజేత అనుకుంటాం. కానీ అపజయాలు, వైఫల్యాల్ని అధిగమిస్తూ లక్ష్యసాధన వైపు పరిశ్రమించేవాడే సిసలు విజేత అని కలాం అంటారు.



- తొడిశెట్టి పరమేశ్వర్, నిర్మల్
(పీజీ హెచ్ఎం, కవి, రచయిత)



ఫోమ్ స్ప్రే చేసిన కారు

- వాహనాలకు సరికొత్త మెరుపులు
- అందుబాటులోకి జర్మన్ టెక్నాలజీ
- తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం

ఫోమ్‌వాష్‌తో తళతళ..

నెన్నెల : బైకులు, కార్లను శుభ్రం చేయించేందుకు ఇన్నాళ్లు వాటర్ సర్వీసింగ్ చేయించేవారు. వాహనాలను నీటితో కడిగిన తరువాత ఆయిల్‌తో తుడిస్తే కాస్త మెరుస్తూ కనిపించేవి. ఉప్పు నీళ్లతో సర్వీసింగ్ చేస్తే వాహనాలు తుప్పు పట్టేవి. కొన్నాళ్లు స్వీట్ వాటర్ సర్వీసింగ్ సెంటర్లు హల్‌చల్ చేశాయి. తాజాగా పట్టణాల్లో ఎక్స్‌ప్రెస్ వాష్ పేరిట జర్మన్ టెక్నాలజీతో ఫోమ్ క్లీనింగ్ అందుబాటులోకి వచ్చింది. అతి తక్కువ నీరు ఉపయోగించి నురగ(ఫోమ్)తో వాహనాలను శుభ్రం చేయడం ఈ వాషింగ్ ప్రత్యేకత. గతంలో ఒక బైక్ వాష్ చేయడానికి 150 లీటర్లకు పైగా నీరు అవసరమయ్యేది. కానీ కొత్త టెక్నాలజీతో 5 లీటర్ల నీరు మాత్రమే ఉపయోగించి వాష్ చేస్తున్నారు. ఫోమ్‌గన్‌తో నురగను స్ప్రే చేసి, క్లాత్‌తో రుద్ది వాష్ చేస్తారు. తరువాత స్టెఫ్‌లాన్ అనే పరికరంతో శుభ్రం చేస్తే కొత్త వాహనంలా మెరిసిపోతుంటాయి. ప్రస్తుతం ఫోమ్ క్లీనింగ్‌కు బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. సెవన్ కార్‌వాష్ ఇన్ కొరియా కార్పొరేషన్ సంస్థ జర్మనీ నుంచి ఫోమ్ వాష్‌తో పాటు ఏకో ఫ్రెండ్లీ వాష్ పద్ధతులను అందుబాటులోకి తెచ్చింది. బ్రిడ్జ్ స్టోన్ వంటి సంస్థలు వర్త్ కంపెనీ సరఫరా చేసే లిక్విడ్‌తో, ఫోమ్‌తో వాహనాలను వాష్ చేస్తున్నాయి. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు మాత్రమే పరిమితమైన ఫోమ్ వాష్ ఇప్పుడు జిల్లా కేంద్రంతో పాటు బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట, మందమర్రిలాంటి పట్టణాల్లో సైతం అందుబాటులోకి వచ్చింది. బైక్‌కు రూ. 70, కార్‌లకు రూ. 350 వరకు చార్జ్ చేస్తారు. బైక్‌లను 15 నిమిషాల్లో, ఫోర్‌వీలర్లను గంటలో వాష్ చేసి కొత్తదానిలా మెరిపిస్తారు.



బైక్‌కు స్టెఫ్‌లాన్ కోటింగ్

వాహనం కొత్తదానిలా మెరిసిపోతుంది..

- ఎండీ ఇబ్రాహీం, కార్ యజమాని, నెన్నెల



వాహనాలకు ఫోమ్‌వాష్ చేపిస్తే కొత్త దానిలా మెరిసిపోతున్నాయి. సమయం కూడా వృథా కావడం లేదు. గతంలో మాదిరిగా గంటల తరబడి వేచిఉండాల్సిన అవసరం లేదు. నిమిషాల్లో వాష్ చేసి ఇస్తున్నారు. వర్షాకాలంలో వారం పది రోజులకు ఒకసారి కార్ వాషింగ్ తప్పనిసరి. గతంలో హైదరాబాదులాంటి మహా నగరాల్లో మాత్రమే ఇలాంటి పద్ధతి ఉండేది. ఇప్పుడు బెల్లంపల్లిలో కూడా అందుబాటులోకి వచ్చింది.

మంచి ఆదరణ లభిస్తోంది..

- అంగల తిరుపతి, కార్ వాష్ నిర్వాహకుడు, బెల్లంపల్లి



ఫోమ్‌వాష్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గతంలో వాషింగ్ చేసే పద్ధతి కంటే జర్మన్ టెక్నాలజీతో చేసే వాషింగ్ భిన్నమైంది. పాత పద్ధతిలో నీరు చాలా వృథాఅయ్యేది. ఇప్పుడు అతితక్కువ నీటితో వాష్ చేస్తున్నాం. నీటి బాధ తప్పింది. బురద, దుమ్ము, ధూళితో వచ్చే వాహనాలే కాకుండా పాత బండ్లను సైతం ఫోమ్‌వాష్‌తో కొత్త వాటిలా మెరిపించగలుగుతున్నాం. వాహనాన్ని బట్టి చార్జ్ చేస్తాం.

గూడెం ఆలయంలో ప్రత్యేక పూజలు..

ఆధ్యాత్మికం



కొలువు దీరిన శ్రీసత్యదేవుడు

- గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుప్రభాతం, ఆరాధన, బాలబోగము.
- ఉదయం 7 గంటల నుంచి ధర్మ దర్శనము, స్వామి తీర్థప్రసాదం వితరణ అర్చకుల పూజలు
- మధ్యాహ్నం 12:15 గంటలకు స్వామివారికి మహా నివేదన, హారతి, మంత్రపుష్పం.
- గూడెం దేవస్థానాన్ని మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు మూసివేస్తారు.
- ఆ సమయంలో ఆలయ కౌంటర్లు, కార్యాలయాలు కూడా మూసి ఉంటాయి.
- సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బోగము, హారతి, మంత్రపుష్ప నివేదన.
- రాత్రి 7 గంటల సమయంలో గూడెం ప్రధానాలయం మూసివేస్తారు.

శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఇలా..

- శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల మొదటి బ్యాచ్ ఉదయం 9 గంటలకు, రెండో బ్యాచ్ ఉదయం 11గంటలకు, మూడో బ్యాచ్ సాయంత్రం 3.30 గంటల నుంచి నిర్వహిస్తారు. వ్రతం ఆచరించే భక్తులు పూలు పండ్లు, కొబ్బరికాయలు, మంగళహారతిప్లేటు, మాణిక్యాలు, చెంబు, గ్లాస్‌ను వెంటతెచ్చుకోవాల్సి ఉంటుంది. మిగిలిన సామూహిక వ్రత పూజా సామగ్రి ఆలయంలోనే అందజేస్తారు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సత్తయ్య, రేషన్ డీలర్ల సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు



దండేపల్లి : నామమాత్రపు కమీషన్లతో జీవనాన్ని కొనసాగిస్తూ నిత్యావసర వస్తువులను ప్రజలకు చేరవేస్తున్న రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. నెలకు రూ.30 వేల వేతనం అందించాలి. రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ప్రభుత్వ ప్రజాపంపిణీ విషయంలో నూతనంగా తీసుకువస్తున్న ఈ- పాస్ విధానంతో పాటు ఎలక్ట్రానిక్ కాంటాలను స్వాగతిస్తున్నాం. రేషన్ దుకాణాలను మినీ సూపర్ మార్కెట్‌లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను అందుబాటులోకి తీసువచ్చేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. చక్కెర, కిరోసిన్ తదితర వస్తువులపై సబ్సిడీ ఎత్తివేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి. రేషన్ సరుకుల ఎగుమతి, దిగుమతులపై డీలర్ల వద్ద నుంచి హమాలీ వసూల్ చేసే కూలిని ప్రభుత్వమే భరించాలి. రేషన్ దుకాణాలను సొంతంగా నిర్మించుకునేందుకు డీలర్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి. ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డులను రేషన్ డీలర్ల కుటుంబాలకు వర్తింపజేయాలి. సొంత ఇల్లు లేని రేషన్ డీలర్లకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి. కేంద్ర ఆహార భద్రత చట్టంలోని అంశాలను అమలు పర్చడం ద్వారా రేషన్ డీలర్ల ఆదాయాన్ని పెంపొందించాలి.

రిజర్వేషన్లు పెంచి వర్గీకరణ చేపట్టండి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నేతకాని మహార్ సంఘం నాయకులు

● నేతకాని మహార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సయ్య

కౌటాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల్లో రిజర్వేషన్లు పెంచిన తరువాత వర్గీకరణ చేపట్టాలని నేతకాని మహార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య డిమాండ్ చేశారు. కౌటాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నేత కాని మహార్ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. ఇది ఏ మాత్రమూ ఆమోదయోగ్యత కాదని అన్నారు. ఎస్సీలో 20 శాతం రిజర్వేషన్ పెంచిన తరువాత వర్గీకరణ చేపడితే ఎవరికీ అభ్యంతరం లేదని చెప్పారు. ఎస్సీలో 59 ఉప కులాలు ఉన్నాయని తెలిపారు. వారందరి అభిప్రాయం తీసుకోకుండా కేవలం ఒక కులం అభిప్రాయం మేరకే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నేతకాని మహార్ కులంలో అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తి ఒక్కరూ లేరన్నారు. మంత్రిగానీ, ఎంపీ కానీ, కలెక్టర్ గానీ ఏ ఒక్క కూడా లేరని అతి కష్టం మీద గత ఎన్నికల్లో బెల్లంపల్లి నుంచి ఒకే ఒక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గెలిచారని తెలిపారు. తమకు కుల ఉందని తామంతా నేత నేసే వారమన్నారు. తాము ప్రస్తుతం దీనావస్థలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కులం నుంచి రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు లేరని చెప్పారు. ఎస్సీ వర్గీకరణను నిలిపి వేయాలని వచ్చే జనవరిలో హైదరాబాద్‌లో లక్ష మందితో సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి తమ తడాఖా చూపిస్తామని తెలిపారు. అందు కోసమే గ్రామ గ్రామాల్లో నేత కాని జెండాను ఆవిష్కరించి నేతకాని మహార్‌కులస్తులను జాగృతం పరుస్తున్నామన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగిన గుణ పాఠం చెప్పామని అన్నారు. మళ్లీ ఈ ప్రభుత్వాలు ఆ పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు. తమకు సహాయం చేస్తే తల వంచి అండగా ఉంటామని, లేదంటే ప్రభుత్వాలు కూల్చడానికి సిద్ధమేనని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వాలు వెంటనే ఎస్సీ వర్గీకరణ ఆలోచన మానుకోవాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నేత కాని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ నేతకాని మహార్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రవీందర్, జిల్లా కన్వీనర్ బసార్కర్ విశ్వనాథ్, కో కన్వీనర్ పుల్లయ్య, దిలీప్, మోతీరాం, మండల నాయకులు జీవన్‌దాస్, శంకర్, అశోక్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



మృతి చెందిన గేదె

భీమారం : మండలంలోని మద్దికల్ గ్రామానికి చెందిన సూరం మాధవరెడ్డి అనే రైతుకు చెందిన గేదె శనివారం తెల్లవారు జామున విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. వీధిలో ఉన్న ఫీడర్ వద్ద ఎర్త్ వైర్‌కు విద్యుత్ ప్రసరించడంతో దానికి తాకిన గేదె అక్కడికక్కడేమృతి చెందింది. దీని విలువ సు మారు 50వేలు ఉంటుందని రైతు తెలిపాడు. విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే గేదె మృతి చెందిందని, పరిహారం ఇప్పించాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌పై నుంచి పడి ఒకరికి గాయాలు



బోల్తా పడ్డ కేజ్‌వీల్స్ ట్రాక్టర్

బెజ్జూరు : మండలంలోని బారెగూడ సమీపంలో పంట పొలాల్లో దున్నుతున్న కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌పై నుంచి పడి డ్రైవర్ తొర్రెం కొండయ్యకు గాయాలయ్యాయి. బారెగూడకు చెందిన కొంట్రంగి భీమయ్య కేజ్‌వీల్స్ ట్రాక్టర్ తో పొలం పనులు చేపడుతుండగా ప్రమాదవ శాత్తు బోల్తా పడింది. దీంతో డ్రైవర్ కొండయ్యకు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు.

రవాణాకు సిద్ధంగా ఉన్న కలప పట్టివేత



అధికారులు పట్టుకున్న కలప

జన్నారం : మండలంలోని ఇందన్‌పల్లి రేంజ్ పరిధిలో గల కలమడుగు మంగల వంతెన వద్ద టాటా పికప్ వాహనంలో తరలించేందుకు సిద్ధంగా ఉన్న కలపను పట్టుకున్నట్లు ఎఫ్ఆర్ఓ రాజారావు తెలిపా రు. ఈ వ్యాన్‌లో 28 దుం గలు ఉన్నాయని, వీటి విలువ లక్ష 50 వేలు ఉంటుందని చెప్పారు. పక్కా సమాచారం మేరకు మంగల మోరి వద్ద ఉన్న వాహనంపై దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. దాడిలో ఎఫ్ఓఎస్ఓ లక్ష్మీనారాయణ, ఎఫ్‌బీఓ కిరణ్‌తో పాటు స్ట్రైకింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడి



గుడుంబా స్థావరాలపై దాడి చేస్తున్న పోలీసులు

జన్నారం: మండలంలోని రాంపూర్ గ్రామంలో శనివారం గుడుంబ తయారు చేస్తున్న స్థావరాలపై ఎస్సై రమేష్‌గౌడ్ దాడులు నిర్వహించారు. గుడుంబ స్థావరాన్ని నిర్వహిస్తున్న బుక్కె సుశీలపై కేసు నమోదు చేసి 20 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 5 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబ తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడిలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య



మృతి చెందిన ఎల్లయ్య

జన్నారం : మండలంలోని దొంగపెల్లి గ్రామానికి చెందిన ఆరె ఎల్లయ్య(45) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో కొడిచె చెక్క(నాటు మందు)తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం భార్య పోచవ్వతో గొడవ పడడంతో భర్త పని చేయడం లేదంటూ ఆమె మందలించింది. దీంతో మనస్తాపం చెంది మందుతాగాడు. బంధువులు గమనించి లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై రమేష్‌గౌడ్ తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'మారుమూల గ్రామాల అభివద్ధే ధ్యేయం'

జైనూర్: మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల ను దశల వారిగా పరిష్కరిస్తోందని చెప్పారు. గతంలో ఎన్నడు లేని విధంగా తమ ప్రభుత్వం ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజల చేత మన్ననలు పొం దుతుందన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి సారథ్యంలో తమ పార్టీ నాయకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు జాడి రవీందర్, గెడాం లక్ష్మణ్, సర్పంచు భీంరావు, మెస్రం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్ రుబెల్లాను విజయవంతం చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంఓ అల్హాం రవి

సిర్పూర్(యూ): మీజిల్స్ రుబెల్లా టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంఓ అల్హాం రవి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీజిల్స్ రుబెల్లా టీకాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఈ నెల 17 నుంచి మీజిల్స్ రుబెల్లా టీకా వేయనున్నామని చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హాజీపూర్ ఆటో యూనియన్ కార్యవర్గం

మంచిర్యాల రూరల్ : హాజీపూర్ మండల జై హనుమాన్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గంను శనివారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అద్యక్షుడిగా సోగాల రమేష్, అద్యక్షుడిగా ఒరుసు రఘు, ఉపాద్యక్షుడుగా గుంపుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నస్పూరి సతీష్, ఉప కార్యదర్శిగా కోట రాజేందర్, కోశాధికారిగా దుర్గం రవి, ఆసాది సతీష్, కార్య నిర్వాహణ అధికారులుగా ఆసాది ప్రవీన్, మల్యాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రభుత్వం

● **మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు**



పెద్దపేటలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు, సమస్యలు తెలుసుకుంటూ..

దండేపల్లి: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ పాలన కొనసాగిస్తోందని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెద్దపేటలో పర్యటించారు. గ్రామంలోని వాడ వాడలా తిరుగుతూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులను ఆదుకోని పంటల సాగు కోసం నీరందించాలన్నారు. రానున్న 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన వారికి నెలకు రూ. 1500 పింఛన్లు, నిరుదోగ్య భృతి కింద యువతి, యువకులకు 3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకవచ్చేలా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం త్రిమూర్తి, అక్కల వెంకటేశ్వర్లు,లక్ష్మినారాయణగౌడ్, బండ ఉదయ్‌కిరణ్, నక్క ధర్మరాజు, తిరుపతి, సంతోష్, చరణ్, మహేష్, సుదాకర్, మారతి ఉన్నారు.

● **ఆర్థిక సహాయం అందజేత..**

దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన దుమ్మని సత్తయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి రూ. 5వేలు, నంబాలకు చెందిన శనిగారపు వెంకటమ్మ మృతి చెందటంతో ఆమె కుటుంబానికి రూ. 5 వేలు, శ్రీరాములపల్లికి చెందిన జక్కుల కోమురక్క మృతి చెందటంతో వారి కుటుంబానికి రూ 5వేలు ఆర్థిక సహాయంను ప్రేంసాగర్‌రావు అందజేశారు. కార్యక్రమంలో నంబాల మాజీ సర్పంచ్ గోపతి పుష్పలత, నాయకులు గడ్డం త్రిమూర్తి, కడ్తల లక్ష్మయ్య, బుద్దె వెంకటేష్, చుంచు కిషన్, రామన్న, మహేష్, ధర్మరాజు తదితరులు ఉన్నారు.

● **టీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి..**

లక్షెట్టిపేట(దండేపల్లి): ప్రజా సంక్షేమాన్ని మరిచి తుగ్లక్ పాలన కొనసాగిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. శనివారం లక్షెట్టిపేట పట్టణం, మండలంలోని జెండా వెంకటాపూర్ గ్రామాలను సందర్శించారు. లక్షెట్టిపేట పట్టణానికి చెందిన రియాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాని ఆయన పరామర్శించి రూ. 5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వర్లు, వెంకటస్వామిగౌడ్, రంజిత్‌సింగ్, రాందేని వెంకటేష్, కలాల రమేష్, ఎల్తపు భూమయ్య, రంజాన్, రాయమల్లు ఉన్నారు.

ఆధ్వానంగా కన్నెపల్లి-కోత్తూర్ లింక్ రోడ్డు


కోతకు గురైన కోత్తూర్- కన్నెపల్లి రోడ్డు

దండేపల్లి: ప్రజలు, రైతుల సౌకర్యాం కోసం గ్రామాల్లో లింక్ రోడ్డు నిర్మించారు. గత ఎడాది క్రితం కురిసిన భారీ వర్షలకు నిర్మించిన లింక్ రోడ్డు సగభాగం కోతకు గురికావడంతో పంటపోల్లాలకు వెళ్లే రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామం నుంచి లక్షెట్టిపేట మండలం కోత్తూర్ గ్రామం సమీపంలో మెయిన్ రోడ్డు వరకు లింకు రోడ్డు ద్వారా మెటల్ రోడ్డు నిర్మించారు. గతంలో కురిసిన బారీ వర్షాల తాకిడికి రోడ్డు సగభాగం మేర కొట్టుకుపోయి గుంత పడింది. దీంతో ప్రతి రోజు ఆరోడ్డుగుండా రైతులు, ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగిస్తారు. ఎదుఎదురుగా ఎడ్లబండి, ఇతర వాహనాలు వస్తే వెళ్లలేని పరిస్థితి నెలకోంది. దీంతో లింకు రోడ్డు వద్ద ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి కోత్తూర్- కన్నెపల్లి గ్రామాల కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని రైతులు, కన్నెపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు


శ్రీకృష్ణుడు, గోపికల వేశధారణలో అలరిస్తున్న చిన్నారులు

నస్పూర్: నస్పూర్ మండలంలోని రేడియంట్, శ్రీరేయిన్‌బో ప్లే స్కూల్స్ సంయుక్తంగా శనివారం నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. చిన్నారులు బృందాలుగా ఆటపాటలు, గోపికలు, శ్రీకృష్ణుడి వేషాధారణలతో ఆలరించారు. ఈసందర్భంగా శ్రీకృష్ణుడి జీవిత గాధను నాటిక రూపంలో ఇచ్చిన ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉట్టి కొట్టడానికి పోటీ పడ్డారు. బహుమతులను సింగపూర్ సర్పంచ్ రాజేంద్రపాణి చిన్నారులకు అందజేశారు. కార్యక్రమంలో రేడియంట్, శ్రీ రేయిన్ బో ప్లే స్కూల్స్ కరస్పాండెంట్ సీహెచ్ రవీందర్, సీసీసీ, శ్రీరాంపూర్ ఏరియా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ప్రిన్సిపల్ రజినీ, శ్రీలత, మమత,ఉపాద్యాయబృందం, పేరెంట్స్ కమిటీ పాల్గొన్నారు.

మంచిర్యాల టౌన్ : కృష్ణాష్టమిని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బచ్‌పన్ ప్లే స్కూల్‌లో శనివారం నిర్వహించిన వేడుకలు చూపరులను అమితంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుని వేశాధరణలో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం అలరించింది.



నస్పూర్‌లో చిన్నారుల నృత్యాలు

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు





మంచిర్యాలలో జెండాను ఎగురవేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, నస్పూర్‌లో..

మంచిర్యాల క్రైం: మంచిర్యాల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ దుర్గారాజ్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తోందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించిందన్నారు. స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర అంజి, నాయకులు దేవి పోశన్న పాల్గొన్నారు.

నస్పూర్: విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరి ష్కారం కొరకు రాజీలేని పోరాటం నిర్వహిస్తామని అఖిల భాతర విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సీనియర్ నాయకులు మొగిళి లక్ష్మణ్ అన్నారు. నస్పూర్ మండలం తీగల్‌పహాడ్ పంచాయతీ పరిధిలోని రాంనగర్ లోని ఆదిత్య పాఠశాలలో శనివారం ఏఐఎస్ఎఫ్ 82 వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక వర్గాలు అమలు చేస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనేక సందర్భాల్లో ఎన్నో సమస్యలపై పోరాటాలను నిర్వహించి విజయం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ 82 వార్షికోత్సవాన్ని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కనుకుంట్ల సన్ని, అచె హరీష్, సాయిరాం, సాయికుమార్, రాంబాబు పాల్గొన్నారు.

ముత్యంపేటలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం


ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

దండేపల్లి : మండలంలోని ముత్యంపేటలో ఇందిరమ్మ కాలనీకి వేళ్లే రహదారికి, పంటపొలాలకు ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభం ఇప్పుడు ప్రమాదకరంగా మారింది. ఈ విద్యుత్ స్తంభంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. స్తంభానికి ఉన్న సిమెంట్ ఊడిపోయి ఇనుపరాళ్ల బయట పడి ఎప్పుడు విరిగిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. విద్యుత్ స్తంభం ఫోల్‌ను మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి చెప్పినా వారు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైన సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త విద్యుత్ స్తంభంను ఏర్పాటు చేయాలని స్థానిక కాలనీవాసులు కోరుతున్నారు.

హరితహారంపై కళాజాతా


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

జన్నారం: మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం వద్ద హరితహారం పథకంపై ప్రజలకు కళాజాతా బృందంచే అవగాహన కల్పించారు. మొక్కటు నాటాలి, వర్షాలు రావాలి అని పాడుతూ ఆద్యంతం ప్రజలను ఆకర్షించే పాటలను పాడారు. కార్యక్రమంలో ముల్కల్ల మురళి, లక్ష్మణ్, పోశం, రమేష్, శ్రావణ్, తదితరులు ఉన్నారు.

ఘనంగా రంగనాథుని జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

మంచిర్యాల క్రైం : గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలను సామాజిక, స్వచ్ఛంద సంఘాల నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయ శాస్త్రానికి సహేతుక ప్రాతిపదికలు నిర్దారించి ఆధునిక లైబ్రరీకి రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు.

కార్యక్రమంలో నాయకులు ఒడ్డెపల్లి మనోహర్,గుమ్ముల శ్రీనివాస్, నాగేంద్రప్రసాద్, శంకర్, బీసీ సంఘాల నాయకులు శ్రీనివాస్, రమేష్, పాల్గొన్నారు.

నిండని చెరువు..

తరుముకొస్తున్న కరువు...

● నీరు లేక వెలవెలబోతున్న చెరువులు.. ● గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

భీమారం: వర్షాకాలం ప్రారంభమై రెండున్నర నెలలు గడిచింది వర్షం జాడలేదు. కనీసం ఈ ఆగస్టులోనైనా వర్షాలు కురుస్తాయో అని రైతులు కళ్ళ కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. కాని ఇప్పటి వరకు ఒక్క భారీ వర్షం సైతం లేక చెరువులు నెర్రెలు బెట్టాయి. పెద్ద చెరువులు సైతం నీటి కుంటలను తలపిస్తున్నాయి. ఒక వైపు రైతులు సేద్యంపై గంపెడాశతో దుక్కిదున్ని నారుపోసి నాటు వేసేందుకు ఎదురు చూస్తున్నారు. కాని వారికి చివరకు నిరాశే మిగిలింది. ఇక మీదట వర్షం కురుస్తుందన్న నమ్మకం, పంటలు పండించిన దిగుబడిని సాధిస్తామని ఆశలు ఏ మాత్రం లేకపోవడంతో భవిష్యత్తుపై భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

భీమారం మండల కేంద్రంలోని కొత్త చెరువు కింద దాదాపు 150 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ భూములన్నింటికీ వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువు నిండితేనే పంటలు సాగు అవుతాయి. కాని ప్రస్తుతం చెరువులో చుక్క నీరు లేకపోవడంతో సాగు మాట దేవుడెరుగు, ఉత్పత్తి గణనీయంగా పడిపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సమీప కాలంలో ఇంతటి వర్షాభావ పరిస్థితిని ఎప్పుడు ఎదుర్కోలేదని రైతులు వాపోయారు. సేద్యాన్నే నమ్ముకొని ఇంత వరకు ఎదురు చూసిన రైతు ప్రస్తుతం ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. కనీసం రబీ కాలంలోనైనా ఆరుతడి పంటలను వేసుకుందామను


నీరు లేక బీడు వారిన భూములు

కుంటే అప్పుడు వాతావరణ పరిస్థితి ఎలా ఉంటుందో అని దిగులు చెందుతున్నారు. ఈ వర్షాభావ పరిస్థితి మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో నెలకొంది. గత సంవత్సరం ఈ సమయానికి వ్యవసాయ పనుల్లో మునిగి తేలిన రైతులు ప్రస్తుత సంవత్సరం ఏ పని లేకపోవడంతో వారి ఉపాధిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ తీవ్ర వర్షాభావ పరిస్థితి కేవలం వ్యవసాయ ఉత్పత్తి పైనే కాకుండా పశువులకు పశుగ్రాసంపై కూడా ప్రభావం చూపుతోంది. ఉపాధి అవకాశాలు లేక వ్యవసాయ కూలీలు ఇంటి వద్దే ఉంటున్నారు. ఇంతటి తీవ్ర ప్రభావాన్ని చూపిన వర్షాభావం నుంచి తేరుకునేది ఎలా అని గ్రామ ప్రజలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

నారుమడి ఎండిపోయింది...

-పోటు ముకుందర్‌రెడ్డి, దాంపూర్



జూన్ చివరి వారంలో నారు పోశాను. వర్షం కురిస్తే సాగు చేసుకుంటాననే ధీమాతో ఇప్పటి దాకా ఉన్నా. కాని వర్షాలు లేక పోసిన నారు మొత్తం ఎండిపోయింది. దాదాపు రూ. 5వేలు నష్టం వాటిల్లింది. ఇలాంటి పరిస్థితిని నేను ఎప్పుడు చూడలేదు. ఇక మీదటైనా వర్షాలు కురవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను.

ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు..

-గొల్లపల్లి రాములు రైతు, భీమారం



కొత్త చెరువు కింద నాకు ఎకరం పొలం ఉంది. వర్షాలు బాగా కురిస్తేనే ఒక పంటకు చెరువు నీరు అందుతుంది. కాని ఈ సంవత్సరం ఇప్పటి వరకు వర్షాలు లేక చెరువుల్లో నీటి చుక్క లేదు. ఇంతటి తీవ్ర కరువు పరిస్థితి నేను ఎప్పుడు చూడలేదు. ఉన్న ఎకరంలో కనీసం ఉన్న పంట అయినా పండిస్తాననే ఆలోచనతో ఉన్నాను.

మరుగుదొడ్ల నిర్మాణానికి మార్కౌట్

భీమారం: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం భీమారం మండలంలోని ఆరెపల్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి మార్కౌట్ వేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే వర్షాకాలంలో అంటు వ్యాధులను నిరోధించవచ్చని లబ్ధిదారులకు ఎంఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా బిల్లులు అందజేస్తామని ఈఓపీఆర్‌డీ సతీష్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

హలో...హలో..

చెన్నూర్ మండల అధికారుల ఫోన్ నంబర్లు..

● తహసీల్దార్	9491053547
● ఎంపీడీఓ	9908734963
● పోలీస్ సీఐ	9440795052
● ఎక్సైజ్ సీఐ	9440902722
● ఎంఈఓ	7382621492
● క్లస్టర్ వైద్యాధికారి	9951019641
● ఎడి(సెరికల్చర్)	9491114394
● ఎడి(అగ్రికల్చర్)	8886614534
● ఐసీడీఎస్ సీడీపీఓ	9491051699
● ఐకెపి ఎపిఎం	9177202573
● ఈజీఎస్ ఎపిఓ	8096604088
● వ్యవసాయశాఖ అధికారి	8886612881
● పశువైద్యాధికారి (కత్తరశాల):	8790997648

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

మందమర్రి రూరల్: పట్టణంలోని వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శనివారం ఘనంగా నూతన విగ్రహాలను ప్రతిష్ఠించారు. శనివారం కందుకూరి రామ బ్రహ్మచారి పర్య వేక్షణలో వేద పండితులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రోత్సాహాల మధ్య వీరబ్రహ్మేంద్ర స్వామి, లక్ష్మి నర్సింహస్వామి, అభయాంజనేయస్వామి, శివలింగం, నంది శ్వరుడు, శనీశ్వరస్వామి విగ్రహాలను ఆలయంలో ప్రతిష్ఠించారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితులు అభి షేకాలు, హోమాలు నిర్వహించారు. యంత్ర కర్తన్యాసం, మూల విరాట్టు, యంత్ర ప్రతిష్ఠాపనలను నిర్వహించారు. ఈ యజ్ఞంలో శ్రీహరి మౌనస్వామి, డాక్టర్ రమేష్‌లు గీతా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ప్రధాన పూజారి రమణాచారి, కుశకుమార చారి, ఆలయ కమిటీ సభ్యులు కస్తూరి నరసింహచారి, డింగరాచారి, రాజు, శ్రీనాథచారి, తదితరులు ఉన్నారు.


పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

చెరువును తలపిస్తున్న చెన్నూర్ బస్టాండ్


డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న స్థానికులు

చెన్నూర్: చెన్నూర్ బస్టాండ్ దుస్థితిపై శనివారం పట్టణ ప్రజలు మంచిర్యాల డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. 1987లో చెన్నూర్‌లో బస్టాండ్ ఏర్పడినప్పటి నుంచి ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. బస్టాండ్ ప్రాంగణం మొత్తం గుంతలమయమైందన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణీకుల సౌకర్యార్థం తగిన సదుపాయాలు లేక పోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు డిపో మేనేజర్ ఎదుట వాపోయారు.

జిల్లాలోనే రెవెన్యూ ఎక్కువగా ఉన్న చెన్నూర్ బస్టాండ్‌లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మేనేజర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గుర్రం శ్రీనివాస్, బాపన్న, మేకల రామస్వామి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్‌ల పంపిణీ


విద్యార్థులకు బుక్‌లను పంపిణీ చేస్తున్న మధుకర్

చెన్నూర్: పట్టణంలోని కోటబొగుడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం సిటీ కేబుల్ ఎండి మాదాసు మధుకర్ నోట్‌బుక్‌లు, బ్యాగులతో పాటు స్టేషనరీని ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమములో ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, పుప్పాల ప్రవీణ్, తనుగుల రవి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'మరుగుదొడ్లను పూర్తి చేయాలి'

మందమర్రి రూరల్: స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అందుగుల పేట గ్రామంలో శనివారం ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ పర్యటించి నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను 15లోగా పూర్తి చేయాలని సూచించారు. పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయరాదని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని పలు మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అందుగులపేట గ్రామ సర్పంచ్ లింగల మల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తు గడువు పెంచాలి'

భీమారం: ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తులకు గడువు పెంచాలని లబ్ధిదారులు కోరారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 15గా ప్రభుత్వం నిర్ణయించింది. కాని వరుసగా నాలుగు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు, మీసేవా కేంద్రానికి సెలవులు రావడంతో దరఖాస్తుదారులు ఈ గడువు తేదీని మరికొన్ని రోజులు పొడగించాలని డిమాండ్ చేశారు. ధ్రువీకరణ పత్రాలు ఇంకా తమ చేతికి అందలేదని, అందువల్ల దరఖాస్తు చేసుకోడానికి వీలు లేకపోవడంతో నష్టపోయే ప్రమాదం ఉందని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కనీసం మరో 4రోజులైన పొడగించినట్లయితే దరఖాస్తుదారులందరికీ లబ్ధిచేకూర్చినట్లు అవుతుందని లబ్ధిదారులు తెలిపారు.

అమ్మయూత్‌కు హరితమిత్ర అవార్డు

జైపూర్: మండలంలోని రామారావుపేటకు చెందిన అమ్మ యూత్ వెల్ఫేర్ సొసైటీకి శనివారం హరితమిత్ర అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాలలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎఫ్ఓ శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా అమ్మయూత్ అధ్యక్షుడు చిప్పకుర్తి వెంకటేష్ హరితమిత్ర అవార్డును అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మయూత్ వెల్ఫేర్ సొసైటీకి హరితహారం కార్యక్రమంలో పాల్గొని చెట్ల పెంపకంపై అవగాహన, విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాల యువజన సంఘం కన్వీనర్ సంతోష్ మాట్లాడుతూ హరితమిత్ర అవార్డు అమ్మయూత్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌కోర్ కమిటీ కన్వీనర్ గుండేటి యోగేశ్వర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దు'

కాసిపేట: దళితుల మధ్య చిచ్చుపెట్టే ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని కోరుతూ మాలమహానాడు ఢిల్లీలో చేపడుతున్న దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రాంమూర్తి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు నస్పూరి నర్సింగులు మాట్లాడుతూ అన్నదమ్ములవలనే కలిసి ఉంటున్న దళితుల్లో చిచ్చురేపి రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలను చేస్తున్నాయని వారు ఆరోపించారు. ఇలాంటి చర్యలు మానుకోకుంటే మాలల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కాసర్ల యాదగిరి, మాలమహానాడు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

విలేకరుల ఫోన్ నంబర్లు

బెల్లంపల్లి	9985402901	కాసిపేట	9550355123
బెల్లంపల్లి టౌన్	9949253601	కన్నెపల్లి	9951914139
బెల్లంపల్లి రూరల్	8106018543	నెన్నెల	9908152456
తాండూర్	8125895922	వేమనపల్లి	9603485580
భీమిని	9441139527		

'కాంగ్రెస్ ఓబీసీ సెల్‌ను పటిష్టం చేసేందుకు కృషి'



అజీముద్దీన్‌కు నియామక పత్రం అందజేస్తున్న ప్రభాకర్

బెల్లంపల్లి టౌన్: జిల్లాలో కాంగ్రెస్ ఓబీసీ సెల్‌ను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ తెలిపారు. శనివారం పట్టణంలోని గాంధీనగర్‌లో నిర్వహించిన ఓబీసీసెల్ కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని నూతన కమిటీలను ప్రకటించారు. ఓబీసీసెల్ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎండీ అజీముద్దీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్‌లకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనీల్‌కుమార్ యాదవ్ నియామక పత్రాలను జారీచేశారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఓబీసీసెల్ కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి చొప్పదండి దుర్గాభవాణి, నియోజకవర్గ ఓబీసీసెల్ అధ్యక్షుడు చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండి లక్ష్మణ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు యశోద తదితరులు పాల్గొన్నారు.

'కౌన్సిలర్‌ను అవమానపరిచిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను సరెండర్ చేయాలి'

బెల్లంపల్లి టౌన్: 10వ వార్డుకు చెందిన కౌన్సిలర్ లక్ష్మిని దూశించి దుర్భాశలాడి అవమానపరిచిన బెల్లంపల్లి మున్సిపాలిటీలో పని చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యను ప్రభుత్వానికి సరెండర్ చేయకుండా జాప్యం చేయడం తగదని టీపీసీసీ కార్యదర్శి మత్తమారి సూరిబాబు తెలిపారు. శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా కౌన్సిలర్‌ను దూశించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, శుక్రవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో 27 మంది కౌన్సిలర్లు చైర్‌పర్సన్ సునితారాణిని ప్రశ్నించగా ఆమె సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడం సరైంది కాదన్నారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా పదవీ చేపట్టిన నాటి నుంచి మున్సిపాలిటీలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయుని తెలిపారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ భహిరంగ చర్చకు సిద్ధంగా ఉందని ఆయన సవాల్ విసిరారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యను ఆర్‌జేడీకి సరెండ్ చేయకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే మున్సిపల్ సమావేశాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కటకం సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, నాయకులు జయరాంయాదవ్, శంకర్‌యాదవ్, ఆడెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదల్ జిల్లా చైర్మన్‌గా బండి రాము యాదవ్

బెల్లంపల్లి టౌన్: కాంగ్రెస్ పార్టీ సేవాదల్ జిల్లా చైర్మన్‌గా బెల్లంపల్లి పట్టణానికి చెందిన బండి రాములును నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి రాజేశ్వర్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తూ టీపీసీసీ కార్యదర్శి మత్తమారి సూరిబాబు తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదల్ సంఘాన్ని బలోపేతం చేసేందుకు అధ్యక్షుడు ఉత్తంకుమార్‌రెడ్డి, ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తున్నట్లు తెలిపారు. బండి రాము నియామకంతో జిల్లాలో సేవాదల్ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, నాయకులు ఎండీ అఫ్జల్, జయరాం, చక్రపాని, మధునయ్య, అన్వర్‌ఖాన్, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన మిషన్ భగీరథ పనులు

● ఈ ఏడాది కూడా నీళ్లు అందడం గగనమే

● రెండేళ్లు గడిచినా ముందుకు సాగని వైనం

కాసిపేట: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు మండలంలో నత్త నడకన కొనసాగుతున్నాయి. పనులు ప్రారంభించి రెండేళ్లు గడిచినప్పటికీ ఆశించిన స్థాయిలో పనులు జరుగకపోవడం మూలంగా మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలానికి శాశ్వతంగా నీటి ఎద్దటి నివారణ కోసం వాటర్ గ్రిడ్ ద్వారా రూ.22కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. 2015లో పనులను ప్రారంభించి ఏడాదిన్నరలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గడిచిన ఏడాదిలో ఎలాంటి పనులు ప్రారంభించకపోగా 6 నెలల క్రితం ఆగమేఘాల మీద పనులను ప్రారంభించారు. మండలంలోని పది పంచాయతీల్లో 57 గ్రామాలున్నాయి. దీని కోసం 30 వాటర్ నిలువ చేసే పాయింట్స్‌లను గుర్తించారు. ఇందులో ఏ ఒక్కటి కూడా కార్యరూపం దాల్చలేదు. ఇదిలా ఉండగా గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ నిర్మాణం కోసం 17.35 కోట్ల నిధులను మంజూరు చేసింది. తెలంగాణ తాగునీటి సరఫరా ప్రాజెక్టు ద్వారా వచ్చే ఏడాది కల్లా పూర్తి స్థాయిలో తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ పనులు ఎక్కడికక్కడే ఉన్నాయి. ఎలాంటి పనులు ప్రారంభించకుండానే గుత్తేదారు మాత్రం డబ్బులు తీసుకొని పనులకు ఎగనామం పెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పనులను వెంటనే ప్రారంభించి వాటర్ గ్రిడ్ పనులను పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



వృధాగా పడిఉన్న మిషన్ భగీరథ పైపులు

ఏడాది గడిచినా పనులు ప్రారంభం కాలేదు..



-పర్వతి మల్లేష్, ధర్మరావుపేట

తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికి నల్ల ఇస్తామని చెప్పి మిషన్ భగీరథ పనులను ప్రారంభించింది. ఏడాది గడిచినప్పటికీ సకాలంలో పనులు పూర్తి కాలేదు. ఈ ఏడాది కూడా ధర్మరావుపేటలో నీటి ఎద్దటి తప్పేలాలేదు. ఇకనైన మిషన్ భగీరథ పనులను ప్రారంభించి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం...



-జడ్పీటీసీ రౌతు సత్తయ్య

మిషన్ భగీరథ పనుల్లో జరిగే అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం. నీటి నిలువ చేసే పాయింట్‌లను గుర్తించి నిర్మాణ పనులు చేపట్టిన తరువాతనే పైప్‌లైన్ పనులు ప్రారంభించాలని చెప్పినప్పటికీ గుత్తేదారు తన ఇష్టానుసారంగా పనులను ప్రారంభించి కోటి రూపాయలు డ్రా చేసుకున్నారు. మిషన్ భగీరథ పనులను గుత్తెదారు చేపడుతున్న నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాను.

'బెల్లంపల్లి ఏరియా లారీలకే ఎల్‌ఎంసీలు ఇవ్వాలి'



మాట్లాడుతున్న లారీ యజమానుల సంఘం నాయకులు

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బొగ్గుగని నుంచి బొగ్గు రవాణా చేసేందుకు బెల్లంపల్లి ఏరియా లారీ ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన లారీలకే ఎల్‌ఎంసీలు ఇవ్వాలని ఆ సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం వినోద్, కోశాధికారి జంజిరాల సురేష్, వైస్ ప్రెసిడెంట్ ఇందూరి మల్లేష్‌లు తెలిపారు. శనివారం బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీరాంపూర్ కోల్‌బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మంచిర్యాల ఓనర్స్ అసోసియేషన్‌లు మందమర్రి నుంచి శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న బొగ్గు గనుల నుంచి రోజుకు 100 నుంచి 200 లారీల బొగ్గు లోడింగ్ చేస్తూ బొగ్గు రవాణా చేస్తున్నారని వారు తెలిపారు. కోల్‌బెల్ట్ ఏరియా లారీ యజమానుల వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన లారీలకు మాత్రమే రోజుకు20 అర్డర్లు ఇప్పిస్తూ, బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన లారీ యజమానులకు తీరని అన్యాయం చేశారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి, బెల్లంపల్లి శాంతిఖని వద్దనే ఎల్‌ఎంసీలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఈ విషయమై త్వరలో సింగరేణి సంస్థ సీఎండీని ఎంపీ, ఎమ్మెల్యేలను, రాష్ట్ర మంత్రులను కలిసి విన్నవించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షుడు వాసాల సత్యనారాయణ, నాయకులు జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

బెల్లంపల్లి టౌన్: అఖిల భారత సగర మహాసభ, సగర క్షేత్రియ వెల్ఫేర్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2016-17 విద్యాసంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్ మీడియట్, డిప్లొమా, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్, ఇంజనీ రింగ్, ఐటీఐ, తదితర కోర్సుల్లో ప్రథమ శ్రేణు లుగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు బెల్లంపల్లి నియోజకవర్గ సగర ఉత్తమ సంఘం రవీందర్, కార్యదర్శి కుర్మ మల్లేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఉదయం 9గంటల నుంచి పురస్కారాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. పదవ తరగతిలో 8.5 జీపీఏ, ఇంటర్‌లో 80 శాతం, డిగ్రీ, డిప్లొమా, పోస్టు గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్, మెడికల్, ఐఐటీ కోర్సుల్లో 78 శాతం ఆపై మార్కులు సాధించిన వారు దరఖాస్తులు చేసుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాల కొరకు సెల్. 86861 31475నంబరును సంప్రదించాలని కోరారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కన్నెపల్లి: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. కన్నెపల్లి మండలంలో నూనతంగా మంజూరైన కస్తూర్బాగాంధీ బాలికల ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఆయన శనివారం ప్రారంభించారు.

అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం రాష్ట్రం లో 513 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించిందన్నారు. నూతనంగా ఏర్పడిన కన్నెపల్లి మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. కొత్త మండలంలో ప్రభుత్వ కార్యాలయాల కోసం పక్కా భవనాల నిర్మాణాల కోసం కృషి చేస్తా మన్నారు. కస్తూర్బా పాఠశాలలకు సరిపడ ఫ్యాన్‌లను మండలంలోని సర్పంచులకు అందజేస్తామని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పొడేటి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి రవూఫ్‌ఖాన్, తహసీల్దార్ విజయానంద్, మండల విద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణు మాదవరావు, జడ్పీటీసీ అల్లి మోహన్, వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్‌గౌడ్, స్థానిక సర్పంచ్ సత్తమ్మ, ఎంపీటీసీ పద్మ, సర్పంచులు రేణుక, మల్లయ్య, అశోక్, రాజాగౌడ్, భీమిని, కన్నెపల్లి మండలాల టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నిరంజన్ గుప్తా, అశోక్, కన్నెపల్లి టీఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుంకరి తిరుపతి, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి సృజని, నాయకులు గడ్డం భీమాగౌడ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రమాదపుటంచున..

● రెడ్‌డేటా బుక్‌లో దేశంలోని..
ఐదు జంతు జాతుల ప్రస్తావన
● ఉమ్మడి జిల్లాలో పులి, రాబందు, మొసళ్ల ఉనికి
● సంరక్షణకు ప్రభుత్వం చర్యలు

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోకపోవడంతో సృష్టిలోని పలు జీవ జాతులు అంతరించి పోయే ప్రమాదం ఏర్పడింది. అభివృద్ధి పేరిట మానవుడు ప్రకృతి ధర్మాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ ఇతర జీవులకు చోటు లేకుండా చేస్తున్నాడు. అడవులను, కొండలను విచ్చలవిడిగా ఆక్రమించడంతో కొన్ని జీవులు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంటర్‌నేషనల్ కన్వెన్షనల్ ప్రొటెక్షన్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సెస్ వారు మన దేశంలో అంతరించడానికి చేరువలో ఉన్న జీవజాతుల జాబితాను తయారు చేశారు. దాన్ని రెడ్ డేటా బుక్ అంటారు. అందులో ఏనుగు, సింహం, పెద్దపులి, రాబందులు, మొసళ్లను చేర్చారు. రెడ్ డేటా బుక్‌లో ఉన్న ఐదింటిలో పెద్దపులి, రాబందులు, మోసళ్ల ఉనికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉంది. వాటి పరిరక్షణకు ఈ ప్రాంతం వేదిక కావడం గర్వకారణం. కాగజ్‌నగర్, మంచిర్యాల అటవి డివిజన్‌లలో పులులు, బెజ్జూరు మండలంలో రాబందులు, జైపూర్ మండలంలో మొసళ్లు సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఫలితంగా అంతరించి పోతున్నాయనుకుంటున్న పులి, రాబందులు, మొసళ్ల సంతతి రోజు రోజుకు పెరుగుతుండటం శుభపరిణామమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ముంచుకొస్తున్న ముప్పును గుర్తించిన పర్యావరణ వేత్తలు గగ్గోలు పెట్టడంతో ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. జీవజాతుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రపంచం లోనే అత్యంత వేగంగా అంతరించి పోతున్న జీవ జాతుల్లో కొన్నింటి ఉనికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉంది.



● పులులకు ఆవాసం

పులి సంతతి అభివృద్ధికి మన జిల్లాలో కృషి జరుగుతోంది. పెద్దపులుల సంతతిని రక్షించుకోవడం కోసం మంచిర్యాల జిల్లాలో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇదేక్రమంలో కవ్వాల్‌లో 89,990 చదరపు హెక్టార్ల విస్తీర్ణంలో 2012 ఏప్రిల్ 12న టైగర్ రిజర్వు ఏర్పాటు చేశారు. భారతదేశంలో ఈ టైగర్ రిజర్వు 41వది కాగా, తెలంగాణలో ఏకైక పులుల సంరక్షణ కేంద్రం కావడం విశేషం. అభయారణ్యాన్ని కోర్, బఫర్ ఏరియాలుగా విభజించి జాతీయ జంతువు సంరణకు చర్యలు చేపడుతున్నారు.కవ్వాల్ అడవుల్లోకి పెద్దపులి వస్తే ఆవాసయోగ్యంగా ఉండేందుకు నీటి సౌకర్యం కోసం సాసర్ పిట్లు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం నుంచి రాత్రి పూట వాహనాల రాకపోకలను నిషేధించారు. అడవి రాజు ఆహారం కోసం శాఖాహార జంతువులను పెంచే పనిలో ఉన్నారు. ఒక్కో పులికి ఏడాదికి 70 నుంచి 80 శాఖాహార జంతువులు ఆహారంగా అవసరం అవుతాయని గుర్తించారు. 2015 సంవత్సరం నుంచి మహారాష్ట్ర నుంచి పులల రాక ప్రారంభం అయిందని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం కాగజ్‌నగర్, నీల్వాయి అడవుల్లో పెద్దపులులు తిరగాడుతున్నాయి. కాగజ్‌నగర్, మంచి ర్యాల అటవీ డివిజన్‌లో ఈ పులులు సంచరిస్తున్నాయి. కాగజ్‌నగర్ అటవి ప్రాంతలో సంచరి స్తున్న రెండు పులులకు అధికారులు పేర్లు కూడా పెట్టారు. అత్యాధునిక సీసీ కెమెరాలు పెట్టి పులుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. కాగజ్‌నగర్ అడవుల నుంచి పెంబీ మీదుగా మైసమ్మలొద్ది దారి గుండా కవ్వాల్‌కు పులులు చేరేలా కారిడార్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు.

● రాబందు(వు)లు

భారీ ఆకారంతో, రెండున్నర మీటర్ల వెడెల్పు రెక్కలతో ఆకాశంలో చక్కర్లు కొట్టే ఈ పక్షి అంతరించే జీవజాతుల్లో చేరిపోయింది. ప్రకృతి సమతుల్యత దెబ్బతినడంతో రాబందుల జీవనం ప్రమాద పుటంచులకు చేరింది. అస్థిత్వాన్ని కోల్పోయే స్థాయికి వాటి సంఖ్య పడిపోయింది. పూర్తిగా చరిత్రలో కలిసిపోయే ప్రమాదంలో ఉన్న రాబందుల ఉనికి కుమరంభీం జిల్లా బెజ్జూరులో ఉంది. దేశవ్యాప్తంగా వాటి అంతర్ధానంపై పరిశోధనలు జరిగాయి. రెండు శాతానికి పడి పోయిన రాబందుల సంఖ్య పెంచే పనిలో ప్రభుత్వం ఉంది. అలాంటి రాబందులు మన దగ్గర ఉండటం విశేషం. బెజ్జూరు మండలం మొర్రిగూడ అటవిప్రాంతలోని నందిగామ రాక్ గుట్టలపైన వాటి ఆవాసం ఉన్నట్లు గుర్తించారు. 20పైనే రాబందులు ఉంటాయనే అంచనాకు అధికారులు వచ్చారు. వాటి సంరక్షణకు చర్యలు చేపడుతున్నారు. పశువుల కోసం వాడే కొన్ని మందులు వాటిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రధానంగా డైక్లోఫినాక్ అనే నొప్పినివారిణి వాడిన జంతు కళేబరాలు తిన్న రాబందులు మృతి చెందుతున్నట్లు గుర్తించారు. రాక్ గుట్టపై ఉన్న రాబందుల సంరక్షణకు నిధులు కేటాయించారు. సంరక్షకులను నియమించారు. వాటి ప్రత్యుత్పత్తికి అనుకూల వాతావరణం ఏర్పాటు చేసే పనిలో అధికారులు ఉన్నారు. గుట్టల నుంచి 50 కిలోమీటర్ల విస్తీర్ణంలో పశువులకు డైక్లోఫినాక్ మందు వాడకుండా ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

●మొసళ్లకు అభయం

జైపూర్ మండలంలోని శివ్వారం అభయారణ్యంలోని ఎల్.మడుగులో మొసళ్ల సంరక్షణకు చర్యలు చేపడుతున్నారు. గోదావరి నదిలో శివ్వారం సమీపంలో సహజ సిద్ధంగా ఏర్పడ్డ అతి పెద్ద మడుగు ఉంది. దీన్నే ఎల్.మడుగుగా పిలుచు కుంటారు. 1978లో ఈ మడుగు ప్రాధాన్యాన్ని పుష్ప కుమార్ అనే వైల్డ్‌లైఫ్ నిపుణుడు ప్రపంచానికి తెలియజేశాడు. మడుగులో ఉన్న సమగ్ర జీవ జాలంపై పరిశోధనలు జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాడు. ఈ ప్రాంతం మొసళ్లకు ఆవాస యోగ్యంగా ఉంటుందని నివేదికలో పేర్కొన్నాడు. ఈ మేరకు ప్రభుత్వం మొసళ్ల పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. పరిసర అడవిని అభయారణ్యంగా ప్రకటించింది. గుట్టలు, పచ్చని అడవుల మధ్య 3 కిలో మీటర్ల వెడెల్పు, 15 కిలోమీటర్ల పొడవుతో ఈ మడుగు విస్తరించి ఉంటుంది. ఇక్కడ 20 మీటర్ల లోతులో నీళ్ల ఉంటాయి.

మొసళ్లతో పాటు అనేక జల, ఉభయచర జీవులు ఇక్కడ అవాసం పొందుతున్నాయి. ఈ మడుగులో అధికారుల లెక్కల ప్రకారం 50 వరకు మొసళ్ళ ఉన్నాయి. రోజు రోజుకు మొసళ్ల సంఖ్య పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో ఎక్కడ మొసళ్ల దొరికినా తీసుకొచ్చి ఈ మడుగులోనే వదులుతారు. జీవవైవిధ్య వెబ్‌సైట్లో ఎల్.మడుగు విషిష్టత పొందుపరిచి ఉంది. ప్రతి ఏటా ఈ మడుగు అభివృద్ధికి, మొసళ్ల సంరక్షణకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. ఈ ప్రాంతాన్ని సున్నిత ప్రాంతంగా గుర్తించాలని అటవీశాఖ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఇలా ప్రభుత్వ పరంగా అంతరించి పోతున్న జీవజాతుల పరిరక్షణకు కృషి జరుగుతోంది. వారసత్వంగా మనకు వచ్చినటువంటి జీవవైవిద్యం, పర్యవరణాన్ని మన భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది.

అట్టహాసంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

మంచిర్యాల రూరల్: హాజీపూర్ మండలంలోని పడ్తనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల రాంపూర్ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో శనివారం శ్రీ సరస్వతి విద్యాపీఠం రాష్ట్ర స్థాయి ఖేల్ ఖూద్ పోటీలు అట్టాహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నల్మాసు కాంతయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. మంచిర్యాల జిల్లా రవాణా శాఖ సీనియర్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గుర్రం వివేకానందరెడ్డి క్రీడా పతాకావిష్కరణ చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడాకారులతో మైదానంలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యా పీఠం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని స్నేహభావాన్ని చాటాలన్నారు. క్రమశిక్షణతో ఉండటం వల్ల ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. క్రీడల వల్ల శారీరక పటుత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. శ్రీ సరస్వతి విద్యాపీఠం, సంఘటన కార్యదర్శి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఖేల్ ఖూద్ శిక్షణ నిరంతరం సాగాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, నిజాయితీతో ఆడుతూ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. మహిళా క్రికెటర్ మిథాలి రాజ్, టెన్నిస్ క్రీడాకారిణి సింధులాగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ముఖ్య అతిథి ఎంవీఐ గుర్ర వివేకానందరెడ్డి మాట్లాడుతూ శిశుమందిరాలు క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తాయన్నారు. శిశు మందిర్ పూర్వ విద్యార్థిగా ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌ల మహమ్మారిని వదలి విద్యార్థులు క్రీడలపై దృష్టి నిలపాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం కరీంనగర్ విభాగ్ కార్యదర్శి దేవేందర్‌రావు, ఆవాస విద్యాలయం కార్యధర్శి సాగి ప్రభాకర్‌రావు, ప్రాంత శైక్షనిక్ ప్రముఖ్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, ఆవాస విద్యాలయం ప్రధాన చార్యులు రావుల రామన్న, ఆయా పాఠశాల ప్రధానాచార్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొదటి రోజు పలు క్రీడాంశాల్లో పోటీలు జరగగా క్రీడా కారులు పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ఆదివారంతో ఈపోటీలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో పడ్తనపల్లి సర్పంచ్ అంకం కృష్ణమూర్తి, ఎంపీటీసీ శైలజ, నాయకులు బొడ్డ శంకర్, భూమన్న, సత్తయ్య, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంవీఐ వివేకానందరెడ్డి

'హెచ్‌ఎంఎస్ నాయకులపై కక్ష సాధింపు'

గోదావరిఖని: హెచ్‌ఎంఎస్ ఎదుగుదలను ఓర్వలేకనే అధికారులు, టీబీజీకేఎస్ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆరోపించారు. శనివారం మేడిపల్లి ఓసీపీ గేట్ మీటింగ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యం కార్మికవ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని, అందుకు వారం రోజుల నుంచి నిరసన తెలుపుతున్నామన్నారు. సమావేశంలో గౌహర్‌బేగ్, రాజు, విజయపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, దామోదర్, శ్రీనివాస్, వెంకటస్వామి, ఓదెలు, రఫి, రాజాపాషా పాల్గొన్నారు.

ఎంవీటీసీలో వసతి సౌకర్యాలను విస్మరించారు

● ఎస్‌సీఎంఎల్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు అన్నయ్య

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని సుమారు 14వేల మంది కార్మికులు ఉన్న అతి పెద్ద ఏరియాలో గనుల శిక్షణ కేంద్రంలో(ఎంవీటీసీ) యాజమాన్యం శుభ్రత, వసతి సౌకర్యాలు విస్మరించిందని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్(ఎస్‌సీఎంఎల్‌యూ)రాష్ట్ర అధ్యక్షుడు అన్నయ్య పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఏరియాలో 14వేల మంది కార్మికులతో పాటు నిత్యం కొత్తగా చేరిన ఉద్యోగులకు ఎంవీటీసీ కేంద్రంలో ప్రతిరోజు 150మంది వరకు వివిధ క్యాటగిరి కార్మికులకు వృతి శిక్షణ అందిస్తారని తెలిపారు. కనీస తాగునీటి సౌకర్యం లేదన్నారు. నీటి శుద్ధి యంత్రం ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదన్నారు. టాయిలెట్స్ ఉన్నప్పటికి నీటి సౌకర్యం లేదన్నారు. శిక్షణ తరగతులకు వచ్చే ఉద్యోగులు సమీపంలోని ఎస్సార్పీ-1గని పరిసర బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్‌సీఎంఎల్‌యూ కేంద్ర ఉపాధ్యక్షుడు జనార్ధన్, యుగేందర్‌లు పాల్గొన్నారు.

మెరుగైన వేతన ఒప్పందానికి కృషి

● ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్

శ్రీరాంపూర్: 10వ వేజ్‌బోర్డులో మెరుగైన వేతన ఒప్పందానికి ఏఐటీయూసీ కృషి చేస్తోందని ఏఐటీయూసీ కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-6గనిని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. కంపెనీలో రాజకీయ జోక్యం పెరగడంతో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఫలితంగా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, కార్మికుల పెండింగ్ సమస్యలు, వేజ్‌బోర్డులో చర్చించాల్సిన అంశాలపై కార్మికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామన్నారు. 17న సాయంత్రం నర్సయ్య భవన్‌లో ఏఐటీయూసీ జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కార్యదర్శి రాంచందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డీకొండ మల్లయ్య, ఫిట్ కార్యదర్శి సంగం సదానందం పాల్గొన్నారు.

జీఎం(సేఫ్టీ)బళ్లారికి ఘన స్వాగతం- సన్మానం

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్ బెల్లంపల్లి రీజియన్ జీఎం(సేఫ్టీ)గా పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా శ్రీరాంపూర్‌లోని ఆర్కె-5గనిని సందర్శించిన బళ్ళారి శ్రీనివాస్‌రావును అధికారులు, యూనియన్ల నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్కె-5గ్రూఫ్ ఆఫ్ మైన్స్ ఏజెంట్ మధుసూదన్, గని మేనేజర్ రాజేందర్‌లు మాట్లాడుతూ ఆయన హయాంలో ఆర్కె-5గని ప్రమాదరహిత గనిగా ఉత్పత్తి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గని రక్షణాధికారి ఓఝా, సిన్హా, ఎస్‌పీ.సింగ్, దేశాయ్, సర్వే అధికారి రాధకృష్ణ, టీబీజీకేఎస్ నాయకులు నర్సింగరావు, నెల్కి మల్లేష్, పిన్నింటి మల్లారెడ్డి, నీలం సదయ్య, భీమయ్య, ఆనందం, లక్ష్మన్, సమ్మయ్య, సత్యనారాయణ, రమణారెడ్డి, రాజయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

'ఎన్నికలను కలిసికట్టుగా అడ్డుకుందాం'

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : వారసత్వ ఉద్యోగాల కల్పనతో పాటు కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్చిన తరువాతే సింగరేణి యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని అప్పటిదాకా ఎన్నికలను కలిసికట్టుగా అడ్డుకుందామని సీఐటీయూ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజుగోపాల్ ఒక ప్రకటనలో కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు లేబర్ డిపార్ట్‌మెంట్, యాజమాన్యం ఎన్నికలు నిర్వహించడానికి చేసే ప్రయత్నాలను అడ్డుకోకపోతే సింగరేణి కార్మిక వర్గం క్షమించదని కూడా ఆయన అన్నారు. కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రస్తుతం ఉన్నది మార్చాలని, లేని పక్షంలో యూనియన్‌ల సమావేశాలు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ హరింపబడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఆర్జీ-2 ఉత్తమ కార్మికులు వీరే...

యైటింక్లయిన్‌కాలనీ: ఈఏడాది డివిజన్ నుంచి ఏడుగురిని ఉత్తమ కార్మికులుగా అధికారులు ఎంపిక చేశారు. 7ఎల్‌ఈపీ గని నుంచి తండిపుడి దుర్గకోటి(ఫిట్టర్), పెండ్లి రాములు(టామర్), వకీల్‌పల్లె గనికి చెందిన మహమ్మద్ అధంసమి(ఎలక్ట్రిషియన్), దుద్దిడ శంకర్(ట్రామర్), ఓసీపీ-3 ప్రాజెక్టు నుండి ఎన్ సంతోష్‌రెడ్డి(ఈ పీ ఎలక్ట్రిషియన్), ఓదెల రాజయ్య(జనరల్ మజ్దూర్), సీహెచ్‌పీ నుంచి కారెంగుల నారాయణ(కన్వేయర్ ఆపరేటర్)లను యాజమాన్యం ఎంపిక చేసింది. ఉత్తమ సింగరేణియన్‌గా ఓసీపీ-3కి చెందిన ఈపీ ఆపరేటర్ బస్వాపత్ర వెంకటేశ్వర్‌ను ఎంపిక చేశారు. కొత్తగూడెంలో జరిగే ప్రధానఉత్సవంలో సీఎండీ చేతుల మీదుగా వెంకటేశ్వర్ సన్మానం పొందనున్నారు.

హెచ్‌ఎంఎస్‌తోనే సమస్యల పరిష్కారం

● ప్రధాన కార్యదర్శి రియాజ్

గోదావరిఖని: హెచ్‌ఎంఎస్‌తోనే కార్మికుల సమస్యలు పరిష్కరించబడుతాయని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్‌కు చెందిన నాయకులు హెచ్‌ఎంఎస్‌లో చేరారు. రియాజ్ అహ్మద్ వారికి కండువాలు కప్పి యూనియన్‌లోని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం తాము చిత్తశుద్ధితో పోరాటం చేస్తుండడం వల్ల కార్మికులందరూ తమవైపు చూస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని హక్కులు సాధిస్తామని రియాజ్ హామీ ఇచ్చారు. నాయకులు కన్నం సత్యనారాయణ, విజయ్‌కుమార్, అక్బర్ అలీ, రాములు, అక్బర్‌పాషా, ఎం రవీందర్, రామకృష్ణ, మనోజ్‌కుమార్ తదితరులు యూనియన్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి సత్తయ్య, వీరస్వామి, దశరథంగౌడ్, ప్రభాకర్, శ్రీనివాస్, రాజయ్య, కరుణాకర్, శరవందు, జాఫర్, సాంబయ్య పాల్గొన్నారు.

● గోదావరిఖని ఉనికే ప్రమాదంలో..

యైటింక్లయిన్‌కాలనీ: 5ఇంక్లయిన్ గని మూసివేసి ఓసీపీ చేస్తే గోదావరిఖని ఉనికే ప్రమాదంలో పడుతుందని, ఓసీపీని ఖని ప్రజలతో కలసి అడ్డుకుంటామని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. శనివారం ఆర్జీ-2 ఏరియావర్క్‌షాప్, వీకేపీ గనుల్లో జరిగిన గేట్‌మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్‌ను మరోసారి గెలిపిస్తే కార్మికులకు మరిన్ని కష్టాలు తప్పవని, సెంటిమెంట్‌తో గెలిపిస్తే యాజమాన్యం పంచన చేరారని ఎద్దేవా చేశారు. వీఆర్ఎస్ ఇస్తామని కోర్టు పేరుచెప్పి తప్పించుకుంటున్నారని, కేవలం సర్క్యులర్‌ను మాత్రమే కోర్టులు తప్పుపట్టిన విషయాన్ని కార్మికులు గుర్తించాలన్నారు. తాడిచర్ల బొగ్గు బ్లాక్ ప్రైవేట్‌పరం కావడం టీబీజీకేఎస్ వైఫల్యమని రియాజ్ పేర్కొన్నారు. వేజ్‌బోర్డులో జరిగిన ఒప్పందాలను అమలు చేయించలేని టీబీజీకేఎస్‌కు జాతీయ సంఘాలను విమర్శించే అర్హతలేదన్నారు. . టీబీజీకేఎస్ ట్రేడ్ యూనియన్ లక్షణాలు లేవని, అదో రాజకీయ పార్టీ గా రియాజ్ పేర్కొన్నారు. కక్షసాధింపు చర్యలతో హెచ్‌ఎంఎస్‌ను భయపెట్టలేరని పేర్కొన్నారు. గేట్‌మీటింగ్‌ల్లో దశరథం, వీరస్వామి, ప్రతాప్‌రావు, గోపాల్‌రెడ్డి, మామిడి తిరుపతి, సోమయాజులు, సత్యనారాయణరెడ్డి, యాకయ్య, రాకం లక్ష్మయ్య పాల్గొన్నారు.



హెచ్‌ఎంఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న, గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న రియాజ్‌అహ్మద్

ఎన్నికలపై కుంతియాతో నాయకుల చర్చలు

● త్వరలో ఉత్తమ్, గండ్ర, దుద్దిళ్లతో కీలక సమావేశం ● ఏఐటీయూసీతో పొత్తుపై తుది నిర్ణయానికి అవకాశం

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికలకు సంబంధించి ఈ నెల 14న జరగనున్న కీలక సమావేశం సందర్భంగా శనివారం రాష్ట్రానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి రామచంద్ర కుంతియాతో సింగరేణి నాయకులు భేటీ అయ్యారు. త్వరలో జరగనున్న సింగరేణి గుర్తింపు ఎన్నికలపై చర్చించారు. త్వరలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తదితరులతో కీలక సమావేశం జరగనుంది. ఏఐటీయూసీతో యూనియన్ ఎన్నికల్లో పొత్తుపై కూడా తుది నిర్ణయం తీసుకుంటామని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలపై సమగ్రంగా కుంతియాతో, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో చర్చలు జరిగాయని, సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల పొత్తు కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారని జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ నాయకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. బొగ్గు గని కార్మికులకు సంబంధించిన ప్రధాన సమస్యలపై కలిసి పోరాడుతామని ఆయన తెలిపారు.


కుంతియాతో జనక్‌ప్రసాద్

కార్మికుల హక్కులను కాలరాస్తున్న గుర్తింపు సంఘం

మందమర్రి రూరల్ : కార్మికుల హక్కులను కాలరాస్తూ వారికి రావాల్సిన హక్కులను గుర్తింపు సంఘం అడ్డుకుంటుందని ఏఐఈయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, భీమ రాజుల సుదర్శన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సివిల్ డిపార్ట్‌మెంటులో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి 13 నెలలు అయినప్పటికీ కార్మికుల నుంచి నెలకు రూ. 20 సభ్యత్వ రుసుమును గుర్తింపు సంఘం వసూలు చేస్తోందని పేర్కొన్నారు. 2012లో గెలిచిన టీబీజీకేఎస్ కార్మికులకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. సంస్థకు వచ్చిన లాబాలు ఎంత, వాటిలో కార్మికులకు 30 శాతం వాటా ఎప్పుడు ఇస్తారో యాజమాన్యం వెల్లడించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ చిట్టీలు, క్యాడర్‌స్కీం అమలు, నాసిరకం బూట్లపై గుర్తింపు సంఘం ఎందుకు మాట్లాడటం లేదన్నారు. కార్యక్రమం లో ఎల్లయ్య, మనోహర్, ప్రభాకర్, లక్ష్మణ్, సర్జన్ రాయమల్లు, శంకర్, జగన్ సుదర్శన్ పాల్గొన్నారు.

'స్వచ్ఛ్‌పక్వాడను విజయవంతం చేయాలి'


జీఎం సుభాని

శ్రీరాంపూర్: కేంద్ర ప్రభుత్వ విభాగాలైన వాటర్, శానిటేషన్ బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు సింగరేణిలో స్వచ్ఛ్‌పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని కోరారు. శనివారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జీఎం సుభాని అన్ని విభాగాల అధికారులకు స్వచ్ఛ్‌పక్వాడ కార్యక్రమ నిర్వహణపై వివరించారు. ఈ నెల 16నుంచి 31వరకు సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా అన్ని గనులు, విభాగాల్లో మొక్కలు నాటడం, అన్ని కాలనీలు, డిస్పెన్సరీలు, పాఠశాలలు, కార్యాలయాలు శుభ్రంగా ఉంచడం నిర్వహించాలని కోరారు. స్వచ్ఛ్ పక్వాడ విజయవంతమయ్యేందుకు కార్యక్రమ వివరాలతో ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్ల ద్వారా తెలియజేస్తాన్నారు. ఈ కార్యక్రమంపై వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, పోస్టర్ల తయారీలో పోటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని కాలనీల్లో పాఠశాల విద్యార్థులు, కాలనీ వాసులు, ఉద్యోగులు, సేవ కార్యకర్తలతో ర్యాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాలనీల్లో నివసించే గృహిణిలకు వంటిల్లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచడం, అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. స్వచ్ఛ్‌పక్వాడను అమలుపర్చి విజయవంతం చేసిన ఏరియాలకు ప్రథమ, ద్వితీయ షీల్డ్‌లు ప్రదానం చేస్తామన్నారు.

న్యాయం అడిగితే శిక్షిస్తారా.?

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యాన్ని న్యాయం అడిగిన కార్మిక సంఘాల నాయకులను శిక్షించడం ఎంత వరకు సమంజసమని హెచ్‌ఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ప్రశ్నించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గెలిచిన ఆర్జీ-1, 2 ఏరియాల్లో తామే గుర్తింపు సంఘమని సీఎల్‌సీ ధ్రువీకరించిందని గుర్తు చేశారు. నిబంధనలకు విర్ధుంగా తమ నాయకుడు రియాజ్ అహ్మద్‌పై రౌడీషీట్ దాఖలు చేయడం, ఇతర నాయకులను అక్రమంగా బదిలీ చేయడం, చార్జిషీట్ ఇవ్వడం సరికాదన్నారు. అక్రమ బదిలీలు, చార్జిషీట్లు వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు కొలిపాక వీరస్వామి, దశరథం గౌడ్, కే శ్రీనివాస్, ఎస్ నర్సయ్య, రాజయ్య, సాగర్, నర్సింహ, డేవిడ్, లక్ష్మయ్య, ఎస్‌కే చంద్, మధు, సాంబయ్య పాల్గొన్నారు.

'క్రీడాకారులపై యాజమాన్యం చిన్నచూపు'

శ్రీరాంపూర్: సింగరేణి క్రీడాకారులను యాజమాన్యం చిన్న చూపు చూస్తోందని ఏఐటీయూసీ కార్యదర్శి బాజీ సైదా పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియాలోని డబ్ల్యూపీఎస్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు, బూట్లు, బ్యాట్లు తదితర క్రీడా పరికరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కంపెనీలో పని చేస్తున్న క్రీడాకారులైన కార్మికులకు పోటీలు నిర్వహించి డివిజన్ స్థాయిలో గెలుపొందిన వారిలో నైపుణ్యత గల క్రీడాకారులను ఎంపిక చేసి కంపెనీ, కోలిండియా స్థాయి పోటీలకు పంపేవారన్నారు. క్రీడాకారుల సౌకర్యాలు చూసేందుకు ప్రతి డివిజన్‌కు స్పోర్ట్స్ సూపర్‌వైజర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ క్రీడాకారులను పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో రాజమౌళి, మురళీ, నర్సయ్య, సదానందం, వెంకటయ్య, కొమురయ్య, అశోక్, మల్లయ్య, వీరమల్లు, మోహన్‌రెడ్డి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి నిధులు 'కాలువ' పాలు

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)
సింగరేణి యాజమాన్యం శ్రీరాంపూర్‌లోని నస్పూర్‌లో కాలనీలను పరిశుభ్రంగా ఉండేందుకు నిర్మించిన డ్రైనేజీ ఒక్క వర్షానికే కుప్ప కూలింది. రూ. 30 లక్షలతో నిర్మించిన మురుగునీటి కాల్వలు దెబ్బతిన్నాయి. కాంట్రాక్టర్లు కుమ్మక్కై అవినీతికి పాల్పడుతూ నాణ్యత లేని పనులు చేస్తూ సింగరేణి నిధులను కాజేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నస్పూర్ కాలనీలోని తాళ్లపల్లి పునరావాస కాలనీ వద్ద నిర్మించిన మురికి నీటి ప్రవాహ ప్రధాన కాల్వను రూ.30 లక్షలతో మూడు నెలల క్రితం నిర్మించారు. నస్పూర్ వద్ద గల మురుగునీటి శుద్ధి కేంద్రం (సీవేజ్‌ప్లాంట్)నుంచి నస్పూర్ కాలనీ చెరువు వరకు 675 మీటర్ల కాల్వను నిర్మించారు. అయితే ఈ నెల 11న కురిసిన ఒక్క వర్షానికే మూడు నెలలు నిండకముందే డ్రైనేజీ సైడ్ గోడలు కూలిపోయి కాల్వ నిర్మాణం కొట్టుకపోయింది.


నాసిరకం పనుల వల్ల కూలిన కాలువ, పగుళ్లు తేలిన కాలువ

నాసిరకంగా పనులు

సివిల్ కాంట్రాక్టర్ల నాణ్యత లేని పనులు, అధికారులు మామూళ్ల మత్తులో ఉంటూ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్మించిన కాల్వ వరద నీటిలో కొట్టుకపోయిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన మురుగునీటి కాల్వ నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నాణ్యతతో కూడిన పనులు చేపట్టకపోవడంతోనే మూడు నెలలకే కాల్వ కూలిపోయింది. 30లక్షలతో నిర్మించిన కాల్వకు ఇరువైపుల మట్టి నింపకపోవడం పట్ల కాలనీ వాసులు విస్మయం వ్యక్తం చేశారు. ప్రధాన డ్రైనేజీ కాల్వ నిర్మాణంలో రెండు వైపు 6ఫీట్ల కాంక్రీట్ గోడలు నిర్మించారు. కానీ అందులో కనీసం ఒక్క ఎత్తు నుంచి మీటర్‌కు ఎయిర్ పైపులు ఏర్పాటు చేయకపోవడంతో నీరు నిలిచిపోయి కూలిపోయింది. అంతేకాకుండా ప్రధాన కాల్వ నిర్మాణం కాంక్రీట్‌తో చేపట్టినప్పుడు ఖచ్చితంగా తట్ట సిమెంట్‌కు రెండు తట్టల కంకర (గ్రైనేట్), నాలుగు తట్టల ఇసుక కలుపాలి. ఆ విధంగా నిర్మించినప్పుడు నాణ్యతతో పాటు దృఢంగా ఉంటుంది. ఇలాంటి నిబంధనలు కాంట్రాక్టర్లు పాటించలేదని కార్మికులు మండిపడుతున్నారు. మూడు నెలల లోపే కూలిపోవడం నాణ్యతలేమికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. కూలిన కాల్వ మెటీరియల్‌ను శాంపిల్‌కు పంపి కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలని పునరావాస కాలనీ వాసులు ఎంపీటీసీ బండారి సుధాకర్, నిర్వాసితులు అగ్గ తిరుపతి, బండారి రమేష్, ఆంజనేయులు, కుమ్మరి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. సివిల్ అధికారులు లక్కు 10శాతం కమీషన్లు తీసుకుంటూ కనీస పర్యవేక్షణ చేయడం లేదని వారు ఆరోపించారు. శ్రీరాంపూర్ జీఎం కూలి కాల్వను సందర్శించి సంబంధిత అధికారులపై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

25న కవి సమ్మేళనం

● జాగృతి జిల్లా కన్వీనర్ లింగంపల్లి ప్రేంరావ్



మాట్లాడుతున్న జాగృతి కన్వీనర్ లింగంపల్లి ప్రేంరావ్

శ్రీరాంపూర్: తెలంగాణ ధిక్కార స్వభావానికి ప్రతీక మన భాష సహజ నుడికారాన్ని సగర్వంగా చాటిన మహనీయులు కాళోజీ- ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 25న తెలంగాణ సాహిత్యకారులతో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ లింగంపల్లి ప్రేంరావ్ పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ గడ్డ అస్తిత్వాన్ని చాటి రాష్ట్ర ఆవశ్యకతపై సంబంధవర్గాలను కార్యోన్ముఖులను చేసిన ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ వైతాళికులు కాళోజీలను స్మరించుకుంటూ ఈ నెల 6నుంచి సెప్టెంబర్ 9వరకు జయంతి ఉత్సవాలను తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 25న మంచిర్యాలలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాకు చెందిన కవులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్‌ఆచార్య హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణలోని ఊరు, బాల్యం, గుర్తులు, సంస్కృతి, భాష, కళలు, ప్రకృతి అంశాలను ఆధారంగా కవులు తమ కవిత్వాలతో అలరింపజేయాలని కోరారు. మంచిర్యాలలోని సాయిచంద్ర ఫంక్షన్‌హాలులో ఈ నెల 20న సాయంత్రం 5గంటలకు కవులు తమ కవిత్వం యొక్క శుద్ధ ప్రతిని సమర్పించాలని కోరారు. కవులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మంచిర్యాల జిల్లాకు చెందిన కవులు మాత్రమే పాల్గొనాలని కోరారు. సమావేశంలో తెలంగాణ జాగృతి జిల్లా కోకన్వీనర్ మద్ది లక్ష్మణ్, లస్మయ్య, కోశాధికారి పడాల వెంకటేశ్వర్‌రావు, పీఆర్‌ఓ చిన్నయ్య, యువజన విభాగం కన్వీనర్ హరీష్‌గౌడ్, మహిళ కన్వీనర్ తిరుమల, రాజేశ్వరి, బెల్లంపల్లి కన్వీనర్ సిడాం శంకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలపై పోరాటమే బీజేపీ లక్ష్యం'

మంచిర్యాల రూరల్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీజేపీ పోరాటం చేస్తుందని మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి అన్నారు. శనివారం హాజీపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో త్వరలో బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి పరిహారంలో అక్రమాలపై విచారణ జరిపి బాధ్యుతలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొండపల్లి నిర్వాసితులకు ఇంటి స్థలాలకు బదులుగా రూ. 3,75,000 ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ముంపు గ్రామాల్లోని నిర్వాసిత కుటుంబాల్లో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు జీవనభృతి చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎనగందుల కృష్ణమూర్తి, బొలిశెట్టి తిరుపతి, గోళ్ల మల్లికార్జున్, సమ్మయ్య, స్వా మిరెడ్డి, భూమేష్, చంద్రమౌళి, జైపాల్‌రెడ్డి, అశోక్ వర్ధన్, మంచి కట్ల మల్లేష్, రాజనర్సు, అమిరిశెట్టి మల్లేష్, తిరుపతి పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి టౌన్: జిల్లాలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉండాడి మల్లయ్య, నాయకులు ఉద్యాల లింగం, శ్రీనివాస్, బాపు, లక్ష్మయ్య, అంజి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. దేశంలో 600 ఆదివాసి తెగలు ఉన్నాయని, 120 రకాల భాషలు మాట్లాడే వారు ఉన్నారని తెలిపారు. నేడు కనీస సౌకర్యాలు లేక, ప్రభుత్వ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని కోలాం చెంచు, కోయ, కొండరెడ్ ఆదివాసీ గిరిజనులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని వారు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాలలో కుమ్రంభీం స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని, ఆదివాసీ గిరిజన భవన్‌లు నిర్మించాలని, జిల్లాలోని మందమర్రి ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

గురుకుల పాఠశాలల జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

కాసిపేట: తెలంగాణ గురుకుల పాఠశాలల పేరెంట్స్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షునిగా కాసిపేటకు చెందిన తీగల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు లింగన్న ఒక ప్రకటనలో తెలిపారు.

నిరుద్యోగులకు శిక్షణ

మంచిర్యాల రూరల్: మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు డీఆర్‌డీఏ ఈజీఎంఎం ద్వారా ఉపాధి కల్పించుటకు మంచిర్యాల పట్టణంలో కొత్తగా నెలకొల్పబోయే ట్రేనింగ్ సెంటర్‌లో రిటైల్ రంగంలో శిక్షణ అందించనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వెంకటి, ఏపీఎం ఆర్‌వీ రాంచందర్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ ఇచ్చి అనంతరం ఉద్యోగం కల్పించనున్నట్లు వారు పేర్కొన్నారు.

'అసంఘటిత కార్మికులను విస్మరించిన ప్రభుత్వం'

నస్పూర్: అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కలవేణ శంకర్ విమర్శించారు. నస్పూర్ మండల హమాలీ కార్మిక సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం గౌరవ అధ్యక్షుడు మేకల దాసు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి కలవేణ శంకర్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టాలను రూపొందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కార్మిక రంగంలో ప్రశ్నించే యూనియన్లను లేకుండా రాష్ట్రంలో చేయాలని ముఖ్యమంత్రి కలలు కంటున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు ఆశ వర్కర్లకు ప్రకటించిన రూ: 6500 వేతనం అమలు చేయలేదని, ఉపాధి హామీ కార్మికులను ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి ముఖ్యమంత్రి నియంత పాలన చేపట్టారని దుయ్యాబట్టారు. ప్రశ్నించిన నేతలపై అక్రమ కేసులను బనాయించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కామారెడ్డిలో కోదండరాం స్ఫూర్తి యాత్రకు అనుమతులు లేవని సాకు చెప్పి అక్రమంగా అరెస్టులను ప్రభుత్వం చేపట్టడం నియంత పాలనా కాదా అని ఎద్దేవా చేశారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల న్యాయమైన హక్కులను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి రవీందర్, హమాలీ సంఘం నాయకులు సంతోష్, ఎల్లయ్య, కుమార్, మధునయ్య, నర్సయ్య, గంగారాం, రమేష్, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి శంకర్

ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు ఏర్పాట్లు ముమ్మరం

● నేడు మంచిర్యాలలో అవగాహన ర్యాలీ ● 17నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభం ● వైద్య, ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ భీష్మ

మంచిర్యాల టౌన్: మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సినేషన్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భీష్మ తెలిపారు. శనివారం ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించనుండగా జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సుగల పిల్లలను మీజిల్స్, రూబెల్లా వ్యాధినుంచి రక్షించేందుకు కేంద్రప్రభుత్వం ఎంఆర్(మీజిల్స్ రూబెల్లా) వ్యాక్సినేషన్‌ను తీసుకువచ్చిందన్నారు. ఈ నెల 17 నుంచి వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభిస్తుండగా 5 వారాలపాటు సెప్టెంబర్ 23 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రతి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు ఇటుక బట్టీలు, మురికివాడల్లో వైద్యసిబ్బందితో వేయించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కాగా ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించేందుకు ఈ నెల 13న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలు, పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొనాలని కోరారు. ఈ టీకాను వేసిన తరువాత చిన్నారికి ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే వారు టీకా వేయించుకున్న కేంద్రానికి గాని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గాని సంప్రదించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో నిర్ణీత తేదీల్లో ఉచితంగా వేస్తారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఎంపిక చేసిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా టీకా వేస్తారని, తట్టు - రూబెల్లా టీకా అత్యంత సురక్షితమైందని ప్రభుత్వం ప్రకటించినట్లు పేర్కొన్నారు.


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో భీష్మ

జిల్లాలో 1లక్ష, 96వేల, 925 మంది చిన్నారులు.....మంచిర్యాల జిల్లాలో మొత్తం 1లక్ష, 96వేల, 925 మంది 9 నెలల ఉంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఆగస్టు 17 నుంచి వరుసగా ఐదు వారాలు టీకాలు వేయనుండగా మొదటి రెండు వారాలు జిల్లాలోని పాఠశాలల్లో టీకాలు వేయనుండగా మూడు, నాలుగు వారాలు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వేస్తారు. 5వ వారం పై నాలుగు వారాల్లో తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారికి వ్యాక్సిన్ ఇస్తారని తెలిపారు. వ్యాక్సిన్ ఇచ్చేందుకు జిల్లాలో 232 మంది ఏఎన్‌ఎంలకు ప్రత్యేకంగా విధులు కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో 21 యూనిట్లు ఏర్పాటు చేస్తుండగా వాటిలో 17 పీహెచ్‌సీలు, 03 అర్బన్ హెల్త్ సెంటర్లు, 01 పీపీ ఏర్పాటు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సింగరేణిలో

విత్తన బంతుల తయారీ కేంద్రం

- ఎత్తైన ప్రదేశాల్లో మొక్కల పెంపకానికి ప్రయోగం
- మందమర్రి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు


విత్తనాల బంతులు తయారు చేస్తున్న మహిళలు

మందమర్రి: మందమర్రి ఏరియాలో అధికారులు మొక్కల పెంపకానికి సంబంధించి వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్ లో విత్తనాల బంతుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విత్తనాల బంతులను ఎత్తైన ప్రదేశంలో విసిరివేయడం ద్వారా అవి పగిలి మొక్కల పెరుగుదలకు దోహదపడతాయి. అంతేగాకుండా మనుషులు వెళ్లలేని ప్రదేశానికి ఈ బంతులను విసిరివేయడం ద్వారా అక్కడ కూడ మొక్కలు మొలిచే అవకాశం ఉంటుంది. ఈ సీడ్ బాల్స్‌ను అవసరం ఉన్న చోటకు సరఫరా చేస్తున్నారు. ప్రధానంగా ఓపెన్‌కాస్టుల్లో తీసినటువంటి ఓబీ మట్టి ఎత్తైన ప్రదేశాల్లో కూడా ఈ బంతులను విసిరి వేసి అక్కడ మొక్కల పెంపకం చేపట్టే ప్రక్రియను ప్రారంభించారు. కాంట్రాక్టు కూలీలు ప్రతి రోజు ఈ బంతులను తయారు చేస్తున్నారు. ఇటీవలే కార్పొరేట్ స్థాయి ఉన్నతాధికారులు ఈ విత్తన బంతుల తయారీని పరిశీలించి జీఎం రాఘవులును అభినందించారు. మట్టి ముద్దలను తయారు చేసి అందులో విత్తనాలు పెట్టి వాటిని వేరే స్థలంలో భద్రపరుస్తున్నారు. మందమర్రి ఏరియాలో పది లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా కాగా 4లక్షలకు పైగా మొక్కలను నా టారు. మందమర్రిలో గ్రీన్‌పార్కుతో పాటు నర్సరీ కూడా ఉంది. దీనికి తోడు విత్తన బంతుల తయారీ కేంద్రం వల్ల భవిష్యత్‌లో మందమర్రి మొక్కల పెంపకంతో హరితశోభను అల్లుకోనుందని చెప్పవచ్చు.


విత్తనాల బంతుల తయారీని పరిశీలిస్తున్న అధికారులు

గుడ్డు.. వెరీ 'గుడ్డు'..




● ప్రతి రోజు తింటే గుండె జబ్బులు దూరం

రెబ్బెన: గుడ్డు తినడం వల్ల ఆరోగ్యాన్ని ఎంతో మెరుగుపర్చుకోవచ్చు. ప్రతి రోజు ఒక గుడ్డు చొప్పున తీసుకున్నట్లయితే ఎన్నో వ్యాధులను దరిదాపులకు రానివ్వకుండా ఆరోగ్యకరంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా గుడ్డులో మనిషికి అత్యవసరమైన 9 ప్రొటీన్లు ఉన్నాయి. అందుకే గుడ్డును సంపూర్ణ ఆహారం అంటారు. గుడ్డు పోషకాల గని. శరీరానికి ఉపయోగపడే ధాతువులు 45 అయితే 44 ధాతువులు (ప్రోటీన్స్) గుడ్డులోనే ఉన్నాయి. గుడ్డులో మరీ ముఖ్యంగా పచ్చసొనలో 12 ఖనిజాలు, 8 లవణాలు ఉంటాయి. పచ్చి గుడ్డులో 51 శాతం ప్రోటీన్లు, ఉడికించిన గుడ్డులో 91 శాతం ప్రోటీన్లు ఉంటాయి. ఒక గ్రుడ్డులో 7 గ్రాముల ప్రోటీన్లు, 6.5 గ్రాముల కొవ్వులు , 1 మిల్లీ గ్రాము ఇనుము, 35గ్రాముల ఫోలిక్‌యాసిడ్ ఉంటుంది.

● **ఉపయోగాలు**

- ప్రతి రోజు గుడ్డును తీసుకుంటే గుండెకు సంబంధించిన వ్యాధులు దరిచేరవు.
- స్త్రీలలో రొమ్ముక్యాన్సర్ రాకుండా గుడ్డులోని తెల్లసొన ఎంతగానో తోడ్పడుతుంది.
- ఉడికించిన గుడ్డును ఉదయం అల్పాహారంగా తీసుకోవడం వల్ల ఊబకాయం నుంచి దూరంగా ఉండవచ్చునని పలు పరిశోధనల్లో తేలింది.
- గుడ్డును తీసుకోవడం ద్వారా 65శాతం బరువును తగ్గిస్తుంది. 10శాతం శరీర కొవ్వును తగ్గిస్తుంది.
- గుడ్డులో ఉన్న రైబోఫ్లోవిన్ చర్మం ఆరోగ్యానికి, సరిగా జీర్ణం కావడానికి దోహదపడుతుంది.
- దీనిలో బీ12 అనే విటమిన్ ఉంటుంది. ఇది ఎర్ర రక్తకణాలు వృద్ధి చెందడానికి సహాయపడుతుంది.
- నాడీవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది.
- గర్భిణులకు గుడ్డులో ఉండే ఫోలిక్ యాసిడ్, ఇనుము పుట్టబోయే బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతుంది.
- గుడ్డు రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధీకరిస్తుంది.
- ప్రతి రోజు గుడ్డు తింటే ఒత్తిడిని తగ్గించుకోవడమే గాక జ్ఞాపకశక్తిని, వ్యాధినిరోధకశక్తిని పెంపొందించుకోవచ్చు.



● **గుర్తుంచుకోవలసినవి..**

- చక్కెర వ్యాధి ఉన్న వారు పూర్తిగా గుడ్డు తినడం కంటే తెల్లసొన తినడం మంచిది.
- రక్తంలో అధిక కొలెస్ట్రాల్ గాని, ట్రెగ్గిజరైడ్స్ గాని వున్నవారు గుడ్డులోని పచ్చసొన తినకూడదు.
- టైపు-2 చక్కెర వ్యాధి ఉన్నవారు గుడ్డును తీసుకోకూడదు. ఒక వేళ తీసుకుంటే వారికి ఎలర్జీ వచ్చే అవకాశం ఉంది.

వినాయక విగ్రహాలకు



'పన్ను'పోటు

- తయారీ ముడి సరుకులపై జీఎస్టీ భారం
- పెరిగిన విగ్రహాల ధరలు
- అమ్మకాలపై ప్రభావం

భైంసా: వినాయక విగ్రహాలకు పన్ను పోటు తప్పడం లేదు. జీఎస్టీ ప్రభావం ముడి సరుకు ధరలపై పడడంతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రాజస్థాన్ నుంచి నాలుగు సంవత్సరాల క్రితం నిర్మల్ జిల్లా భైంసాకు వలస వచ్చిన పలు కుటుంబాలు కేవలం విగ్రహాల తయారీపైనే జీవిస్తున్నాయి. ఆకర్షణీయమైన రంగులతో వివిధ రూపాల్లో గణపతి దేవతామూర్తుల విగ్రహాలకు వీళ్లు ప్రాణం పోస్తారు. ఏళ్ల తరబడి దేవతామూర్తుల కళారూపాలను ఆవిష్కరిస్తున్న వీరి జీవితాలు మాత్రం రోజురోజుకూ రంగులు మారుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు అతితక్కువ ధరకే లభిస్తుండటంతో వీరి జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

● **విగ్రహాల తయారీతోనే జీవనం**

దేవుడి విగ్రహాల తయారీపైనే ఆధారపడి చాలా కుటుంబాలు జీవిస్తున్నాయి. రాజస్థాన్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన కుటుంబాలు వినాయక చవితి, దేవీ నవరాత్రులకు విగ్రహాలు తయారు చేస్తుంటాయి. భైంసాలో వీరు తయారు చేస్తున్న విగ్రహాలను పరిసర ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి సైతం కమిటీల నిర్వాహకులు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. జిల్లాలో సుమారు 20 కుటుంబాలు ఇలా రాజస్థాన్ నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. అయితే ఎలాంటి సంక్షేమ పథకాలు వీరి దరికి చేరడం లేదు.

● **ముడి సరుకులపై జీఎస్టీ**

సాధారణంగా కళాకారులు వినాయక విగ్రహాలను జనవరి నుంచి వినాయక చవితి పండగ వచ్చే వరకు తయారు చేస్తుంటారు. భారీ విగ్రహాల నుంచి చిన్న విగ్రహాల వరకు తయారు చేస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ ప్రభావం వీరి జీవితాలపై పడింది. గతంతో పీవోపీ బస్తా ధర రూ.200 ఉంటే ఈ ఏడాది రూ. 250 వరకు చేరింది. గతంలో రెండు లారీ లోడ్లు దిగుమతి చేసుకుంటే ప్రస్తుతం పెరుగుతున్న ధర కారణంగా ఒక్క లోడుతో మాత్రమే సరిపెడుతున్నారు. గతేడాది కంటే పాతిక శాతానికి పైగానే విగ్రహాల తయారీ తగ్గించామని వారు చెబుతున్నారు. గతేడాది పెద్ద విగ్రహాలు రూ.15 వేలకు విక్రయిస్తే ఈ ఏడాది అదే విగ్రహం రూ.20 వేలకు విక్రయించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.





వినాయక విగ్రహాలకు రంగులు అద్దుతున్న రాజస్థానీయులు



జీఎస్టీతో ధరలు పెరిగాయి

-గోపాల్, రాజస్థానీ, విగ్రహాల తయారీదారుడు



రెండు దశాబ్దాలుగా విగ్రహాల తయారీతోనే జీవనాన్ని కొనసాగిస్తున్నాం. అయితే గతంతో పోల్చితే విగ్రహాల తయారీ గిట్టుబాటు కావడంలేదు. వినాయక చవితికి మాత్రమే అమ్మకాలు ఉంటున్నాయి. ఈ ఏడాది జీఎస్టీ ప్రభావంతో ముడిసరుకుల ధరలు పెరిగాయి.

'అల్‌బుకారా'తో ఆరోగ్యం మెండు

కాగజ్‌నగర్ టౌన్ : వర్షాకాలంలో లభించే అల్‌బుకారా పండ్లతో వివిధ ఆరోగ్య సమస్యలను నయం చేయవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు దరి చేరకుండా ఈ అల్‌బుకారా ఫలాలు నియంత్రిస్తాయని ప్రతీతి. ప్రస్తుతం ఈ పండ్లు కాగజ్‌నగర్ మార్కెట్లో కిలో రూ.200 అమ్ముడవుతున్నాయి. ఎన్నో ఔషధ గుణాలుండే ఈ ఫలం అచ్చు ఆపిల్‌ను పోలి ఉండి సైజులో చిన్నదిగా ఉంటుంది. తీపి, పులుపు, వగరుల సమ్మేళనంతో అధిక పోషకాలను అందిస్తుంది.



● **అల్‌బుకారాలో అధిక పోషకాలు...**

ఈ పండ్లలో ఎక్కువగా పోటాషియం, సోడియం ఖనిజాలు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, భాస్వరం, జింక్, రాగి, సెలెనీయం ఫ్లోరైడ్ , బీటా కెరోటిన్ తదితరాలతో పాటు విటమిన్లు ఏ, సీ, ఈ, కే అలాగే పిండి పదార్థాలు, మాంసకృత్తులు అధికంగా ఉంటాయి. అల్‌బుకరాను పరిగడుపున తింటే విరేచనాలు సాఫీగా ఉంటాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఆకలి పెరిగి, జీర్ణక్రియ సక్రమంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. అలసట, నిద్రలేమి, బలహీనత, ముక్కు నుంచి నీరు కారే ఇబ్బంది నుండి ఉపశమనం లభిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. విటమిన్ ఈ యూవీ కిరణాల వలన కలిగే హానిని నిరోధిస్తుందని, బీటా కెరోటిన్ ఊపిరితిత్తులు , నోటి క్యాన్సర్ కణాలపై ప్రభావ చూపుతుందని, అలాగే విటమిన్ కే రక్తాన్ని గడ్డకట్టనివ్వకుండా గుండె పనితీరును మెరుగు పరుస్తుందని పేర్కొంటున్నారు. విటమిన్ సీ చుండ్రును పోగొట్టి, జుట్టు ఒత్తుగా పెరిగేలా సహాయపడుతుంది. అలాగే మతి మరుపును కూడా పోగొట్టి మెదుడుకు చురుకుదనాన్నిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించడమే కాకుండా అరికాళ్ల మంట, నొప్పులను నివారిస్తుంది. ఎండిన పండ్లలోనూ కూడా పలు వ్యాధులను నయం చేసే పోషకాలుండడం వలన మార్కెట్‌లోని పలు షాపుల్లో అల్‌బుకారా ఎండిన పండ్ల విక్రయాలు కూడా అధికంగానే కొనసాగుతుంటాయి.

- అధిక పోషకాలు ఈ ఫలం సొంతం

అల్‌బుకారాతో అధిక లాభాలు..

- డాక్టర్ శివదర్శనం, కాగజ్‌నగర్



అల్‌బుకారా పండులోనూ చాలా ప్రత్యేక గుణాలున్నాయి. ప్రతి ఒక్కరూ ఈ పండ్లు తినడం వల్ల లాభాలు అధికంగానే ఉంటాయి. ఈ అల్‌బుకారా ఫలాలు చాలా అరుదుగా లభిస్తాయి. ఎన్నో పోషకాలున్నా వీటి గురించి చాలా మందికి తెలియదు. ఆకలి, జీర్ణక్రియ, నిద్రలేమి, జలుబు, ఊపిరి తిత్తులు, నోటి క్యాన్సర్, గుండె పనితీరుతో పాటు షుగర్, మెదడు పనితీరును మెరుగు పరచడంలో ఈ ఫలం కీలకంగా వ్యవహరిస్తుంది. సీజన్‌లో లభించే ప్రతీ పండును తినడం అలవాటు చేసుకోవాలి. మంచి పండ్లు తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లబిస్తాయి. అలాగే వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంది.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ళ ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



